RAJA SNOW
రాజా
టాల్కమ్ పౌడరు

ఉదయం ** PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

విజయవాడ
బుధవారం
2—1—1980
ANDHRAPATRIKA
Regd H/VJ No 49

సంపుటం : 66
సంచిక 271
పుటలు : 6
వెల 30 పైసలు

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

Good Living
IS A SERIES OF PLEASANT INCIDENTS— BAPALALS BECOME IMPORTANT IN YOUR GOOD LIVING— BECAUSE OF THEIR CONTRIBUTION OF EXQUISITE SILVER ARTWARES
బాపాలాల్ & కం. నగలు చేయువారు
రాయపేట జంక్షన్, మద్రాస్-600003

226 నియోజకవర్గాలలో రేపే పోలింగ్

చరణ్‌సింగ్, శ్రీమతి గాంధి, బహుగుణ, చవాన్ ప్రభృతుల భవితవ్యం నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 1 జనవరి మూడవ తేదీ గురువారంనాడు పోలింగ్ జరగనున్న పార్లమెంటరీ నియోజకవర్గాలలో కడచిన మెలోజులుగా సాగుతున్న ఎన్నికల ప్రచారం నేటి సాయంత్రంతో అంతమయింది రెండువందల ఇరవయిఆరు నియోజకవర్గాలలో పూర్తిగాను, మరో పదిహేడు నియోజకవర్గాలలో పాక్షికంగాను ఆరోజున పోలింగ్ జరుగుతుంది మొత్తం పద్దెనిమిదిరాష్ట్రాలు, తొమ్మిది కేంద్ర పాలిత ప్రాంతాలలో ఈ నియోజకవర్గాలున్నాయి.

కడచిన మూడుసంవత్సరాలకాలంలో లోక్‌సభ ఎన్నికలకు దేశవ్యాపిత ప్రచారం జరగడం ఇది రెండవసారి ప్రచారం మొత్తం మీద మందకొడిగా సాగినప్పటికి, కడచిన ఇరవయి నాలుగు గంటలలో వేగం పుంజుకున్నది పోటీలో వున్న వివిధ పార్టీలవారు, అభ్యర్థులు సాధ్యమయినంత హెచ్చు ఓటర్లకు తమ వాదాలను వివరించడానికి ఈ ఇరవయి నాలుగంటలలో కృషిచేశారు అయితే వోటర్ల ఔదాసీన్యం వల్ల ప్రచారం ఇందుటి రెండు ఎన్నికలు స్థాయిని అందుకో లేదు

ఈ నియోజక వర్గాలలో ఆరురోజు ప్రచారంలో ప్రధానంగా ఆరోపణల రూపంలో సాగింది

జనవరి మూడవ తేదీన జరిగే పోలింగ్ మొదటి దశలో భవితవ్యం నిర్ణయమయ్యే ప్రముఖులలో ప్రధాని శ్రీ చరణ్ సింగ్, ఉపప్రధాని శ్రీ వై బి చవాన్, మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ఇందిరా కాంగ్రెస్ సెక్రటరీ జనరల్ శ్రీ బహుగుణ, జనతా [ఎస్] కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీ రాజనారాయన్

గురువారం నాడు తొలిదశలో ఏడురాష్ట్రాలలోనూ, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, మేఘాలయ,నాగభూమి, ఒరిస్సా, పంజాబ్, ఎక్కడా—మొత్తం తొమ్మిది కేంద్ర పాలిత ప్రాంతాలలోను పోలింగ్ పూర్తయిపోతుంది.

రెండవ దశలో—జనవరి ఆరున— నాలుగు రాష్ట్రాలలో మాత్రమే—అస్సాం, బీహార్, త్రిపుర, పశ్చిమ బెంగాల్— ఒక రోజు పోలింగ్ ఉంటుంది పదకొండు రాష్ట్రాలలో రెండు రోజులు—జనవరి మూడు, ఆరు తేదీలలో పోలింగ్ జరుగుతుంది

లోక్‌సభలోని అయిదువందల నలభయి రెండుస్థానాలకుగాను అయిదు వందల ఇరవయి నాలుగు స్థానాలకు పోలింగు జరుగుతుంది అస్సాంలోని పన్నెండు నియోజక వర్గాలలోను, మేఘాలయలోని ఒక నియోజక వర్గంలోను పోలింగ్ జరగదు

జమ్ము, కాశ్మీర్, లడక్, బారాముల్లాలలో మంచు దట్టంగావడు ప్రాంతాల్లో పోలింగ్ వాయిదా వేయబడింది ఒరిస్సా, పశ్చిమ బెంగాల్‌లోని చెరొక నియోజక వర్గంలోను అభ్యర్థుల మృతివల్ల పోలింగ్ రద్దయింది

జమ్మూ, కాశ్మీర్‌లో పాలక పక్షమయిన నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థి డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా [షేక్‌అబ్దుల్లా కుమారుడు] పోటీ లేకుండా ఎన్నికయ్యారు

ఎన్నికల ప్రచారం మొత్తం మీద ప్రశాంతంగానే సాగింది

అర్స్ సభ బహిరంగ చేయదలచినవారిపై బాష్పవాయు ప్రయోగం

పాండవపుర [కర్నాటక], జనవరి 1 కాంగ్రెస్ [యు] అధ్యక్షుడు శ్రీ దేవరాజఅర్స్ నేటి సాయంత్రం యిక్కడ ప్రసంగించవలసి వున్న ఎన్నికల ప్రచారసభను భగ్నం చేయడానికి ప్రయత్నించిన గుంపును చెదరగొట్టడానికి పోలీసులు రెండు బాష్పవాయు గోళాలను ప్రయోగించి, లాఠీచార్జి జరిపారు ఈ గుంపు ఇందిరా కాంగ్రెస్ మద్దతు దార్లని పేర్కొనబడింది



చెన్నారెడ్డి ఉద్ఘాటన

డాక్టర్ల సమ్మె చట్టవిరుద్ధం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జనవరి 1 "డాక్టర్ల సమ్మె చట్ట విరుద్ధమైనది వారి వేతనాల కంటే వారి సేవలు చాలా విలువైనవి నేనూ డాక్టరునే, డాక్టర్ల సమస్యల పట్ల నాకు సహజంగానే సానుభూతి వుంది" అని ముఖ్యమంత్రి డా మర్రి చెన్నారెడ్డి నగరంలో అఖిలభారత పారిశ్రామిక వస్తు ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు

వేతనాల సంఘం సిఫార్సులను ప్రభుత్వం పూర్తిగా అంగీకరించింది కొత్తవేతనాల కయ్యే రు 64 కోట్లు ప్రభుత్వం ఉదారంత్ ధరిస్తోంది ఇక వేతనాలలోని వరకణ ఒక్క డాక్టర్లకే గాక అన్ని శాఖల ఉద్యోగులకు సంబంధించి వుంది అని ఆయన చెప్పారు

'ప్రభుత్వం తలుపులు మూసుకుని కూర్చోలేదు చర్చలకు ఎప్పుడూ సిద్ధమే కాని ఆ చర్చలు మొదట శాఖాధిపతులతోనూ ప్రధాన కార్యదర్శితోనూ, వైద్య శాఖ మంత్రితోనూ జరగవలసి వున్నది ఆ పైన ముఖ్యమంత్రి వద్దకు రావచ్చు" అని ఆయన సంసిద్ధత వ్యక్తం చేశారు

ప్రదర్శనల ప్రీమియమును గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ శాశ్వతమైన ప్రాతిపదిక మీద ప్రదర్శనశాలలు తాలూకా స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోనూ ఏర్పడాలని సూచించారు ప్రదర్శనలకు ఒక ప్రత్యేక శాఖ అవసరమని ఆయన అన్నారు

ఈ ప్రదర్శన ప్రారంభిస్తూ వచ్చినవారందరూ రాష్ట్ర అధికార భాష తెలుగులో ప్రసంగించారు

ఈ యేడు ప్రారంభోత్సవ ప్రసంగానికి ముఖ్యమంత్రి ఉర్దూను ఎంపిక చేసుకున్నారు'

బలియాలో గట్టి పోటీమధ్య శ్రీ చంద్రశేఖర్ నిబ్బరం

బల్లియా, జనవరి 1 బల్లియానియోజకవర్గంలో జనతా అభ్యర్థులు శ్రీ చంద్రశేఖర్, కాంగ్రెసు [ఐ] లోకదళ్ అభ్యర్థుల నుండి గట్టిపోటీని ఎదుర్కొంటున్నారు

ఉత్తరప్రదేశ్ తూర్పుభాగంలోఉన్న ఈ ఆర్థికంగా వెనుకబడిన స్థానంలో చాలాసంవత్సరాలుగా శ్రీ చంద్రశేఖర్ ఏకైకుడుగా పరిగణింపబడుతూ వచ్చారు

ఆత్మవిశ్వాసంలోను యువ తేజంలోను ఉన్న శ్రీ చంద్రశేఖర్‌మాత్రం యీ పద్దెనంలో తన వార్టీకి అధికస్థానాలు సంపాదించి, తిరిగి అధికారంలోకి కూర్చోపెట్టే బాధ్యతను పైన వేసుకున్నారు

ఆయన దాదాపు యావద్దేశంలోను ప్రభంజనంలా పర్యటన పూర్తి చేశారు ఎలాంటి కవ్వాలు లేకుండా హాటాగా ఉన్న దువ్వుల్ను మాట్లాడే ఆయన ప్రసంగాలు వినడానికి దక్షిణాదినగాని ఉత్తరాదినగాని జనం భారీగా హాజరయినారు

చాలా చోట్ల ఆయనను సాధీ [మిత్రుడు] అని యువసామ్రాట్ అని ప్రస్తుతిస్తుంటే ఆ సోషలిస్టు వాదికి కొంచెం ఇరకాటంగా కూడా ఉండేది

ఈ జనతా నాయకుడు గత 3 వారాలుగా రోజుకు సుమారు డజను సమావేశాల్లో దేశమంతా ప్రసంగిస్తూ వచ్చారు జనవరి 6వ తన నియోజక వర్గంలో పోలింగ్‌కు ఒకరోజు ముందుగా జనవరి 4 నఆయన ప్రచారానికి ఇప్పటికి వస్తున్నారు, ఆయన ప్రత్యర్థులు చేపట్టాడానికి ఏ మాత్రం తొణకకుండా 52 సంవత్సరాల వయస్సుగల శ్రీ చంద్రశేఖర్ నిబ్బరంగా ఉన్నారు ఆయన ప్రత్యర్థులలో ఒక రయిన శ్రీ జ్ఞానేశ్వర్‌మిశ్ర [జనతా పక్ష] లోహియా అనుచరులు శ్రీ చంద్రశేఖర్ ఆచార్య నరేంద్రదేవ్ మండిస్వార్థి పొందిన వ్యక్తి

బీహార్‌లో చలివల్ల మందకొడిగాప్రచారం

పాట్నా, జనవరి 1 బీహార్‌లో వరిగాడ్పువల్ల ఎన్నికల ప్రచారోద్యమం మందంగా ఉంది రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ఆశ్చర్యంగా ఆరంభమయి క్రమక్రమంగా ఉధృతం పుంజుకుంటూంది రాష్ట్రం అంతటా జనవరి 6 న ఒకే రోజు పోలింగ్ జరుగుతుంది

చలిగాడ్పుకు 40 మంది మరణం

చలిగాడ్పువల్ల ఇంతవరకు రాష్ట్రంలో మొత్తం 40 మంది మరణించారు. ఢిల్లీ కాశ్మీరుకి గురిఅయి ఉన్న అనేక జిల్లాల్లో వర్షాలుపడ్డట్లు కూడా సమాచారం అందింది.

కొత్త సంవత్సరాది ఉదయాన దట్టమైన మంచుతెరమధ్య పొద్దుపొగరిన చిద్దకంగా విచ్చిలేచింది లోపంలా మేఘాలు కమ్ముకున్నాయి. మధ్య మధ్య చినుకులుకూడా పడ్డాయి

వానవల్ల కొన్నిచోట్ల రాజకీయపక్షాలు ఎన్నికల సభలను రద్దుచేసుకొనవలసివచ్చింది. కార్యకర్తలు ఇంటింటికివెళ్లి ప్రచారం సాగిస్తున్నారు.

జనవరి 4 న ప్రచారోద్యమం నిలువుపోకే సవరం దగ్గిరపడుతున్నకొద్దీ ప్రధాన పక్షాల జాతీయ నాయకులు దృష్టి ఆఖరి క్షణపు ఉద్యమ వ్యవహారాంపై కేంద్రీకరించారు

రాష్ట్రంలోఉన్న 54 స్థానాలకు 594 మంది పోటీ చేస్తున్నారు అందులో 417 మంది స్వతంత్రులు

శ్రీమతిగాంధి, చరణ్, బహుగుణలకు గట్టిపోటీ

న్యూఢిల్లీ, జనవరి 1- 7వ లోక్‌సభ ఎన్నికలకు ఒనవరి 3వ తేదీన జరిగే మొదటిదశ పోలింగులో ఉత్తరప్రదేశ్‌లోని 301 మంది వోటర్లు [వీరిలో 138 కోట్లు స్త్రీలు] తమ వోటు హక్కును వినియోగించుకుని, పోటీ చేస్తున్న 617 మంది అభ్యర్థుల నుండి తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు రాష్ట్రంలో 34 వెలకుపైగా పోలింగు కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి

ఈ పోలింగులో వారివారి భవిష్యత్తులు నిర్ణయం కానున్న ప్రముఖ వ్యక్తులలో ప్రధాని శ్రీ చరన్‌సింగ్, కాంగ్రెసు[ఐ] అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి, లోకదళ్ కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీ రాజనారాయన్, శ్రీ హెచ్ ఎన్ బహుగుణ, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ కమలాపతిత్రిపాఠి ఉన్నారు

ఈ రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలతో పాటు మూడు అసెంబ్లీ నియోజక వర్గాలకు ఉపఎన్నికలకు పోలింగు జరుగుతుంది

ఉత్తరప్రదేశ్ నుండి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారిలో 42 మంది రద్దయిన లోక్‌సభ సభ్యులు వీరిలో 25మంది జనతాటిక్కెట్టుపైన, 12 మంది జనతా[ఎస్] టిక్కెట్టుపైన, 5గురు కాంగ్రెసు[ఐ] టిక్కెట్టుపై పోటీ చేస్తున్నారు వీరుగాక రాజ్యసభకు సభ్యులైన శ్రీ కల్పనాథ్‌రాయ్, శ్రీమతి విజయరాజే సింధియా, శ్రీ కమలాపతి త్రిపాఠీ లోక్‌సభకు పోటీ చేస్తున్నారు

పార్టీకంగా పోలింగు జరిగే 12 నియోజక వర్గాలలో నవో 3వ తేదీన పోలింగు జరిగే మొత్తం 50 స్థానాలకు కాంగ్రెసు[ఐ] జనతా పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు జనతా [ఎస్]47 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది

ఈసారి ప్రచారం మహాఉధృతంగా సాగిన రాయ్‌బరేలీ బాగ్‌పట్, వారణాసి, గర్వాల్, నైనిటాల్, ఘోసి, అజంఘర్, మీరట్ నియోజవర్గాలలో ఎన్నికల ఫలితాలు ఆత్రంతో ఎదురు చూడబడ తున్నాయి

బాగ్‌పట్ నియోజకవర్గంలో ప్రధాని శ్రీ చరన్‌సింగ్ తమ పాత ప్రత్యర్థి అయిన శ్రీ రామచంద్రదికాల్ పాటిని, కాంగ్రెసు [ఐ] అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి రాయ్‌బరేలీలో శ్రీమతి విజయరాజేసింధియా తీవ్రమైన పోటీని ఎదుర్కొంటున్నారు

—ం—

ఉత్తర భారతంలో తీవ్రమైన చలి

న్యూఢిల్లీ, జనవరి 1 రాజస్థాన్‌నుంచి బీహార్ వరకు గంగఉత్తర భారత దేశంలోపెక్కుచోట్ల వర్షాలు, హిమపాతం కారణంగా ఈ ప్రాంతం తీవ్రమయిన శీతల వాతావరణానికి గురి అయినట్లు యిక్కడకు వార్తలు అందాయి

శ్రీనగర్ లోయలోను, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లోని నైనిటాల్ జిల్లాలోను మంచు దట్టంగా పడ్డట్లు తెలియవచ్చింది

విజయవాడలో సిటీబస్సులు,రిక్షాల బంద్

విజయవాడ, జనవరి 1 నూతన ఆంగ్ల సంవత్సర ప్రారంభదినం కానుకగా, విజయవాడలో ఉదయంనుంచి ఎటీ బస్సులు, రిక్షాలు బంద్ కావడంతో ఎట్టణ పౌరులు, తీవ్ర అసౌకర్యానికి గురైనారు

గతరాత్రి మారుతినగర్ ప్రాంతంలో ప్రొద్దు పోయాక ఒక ఎటీ బస్సు రిక్షాను ఢీకొనడంతో రిక్షా కార్మికుడు చనిపోయాడు దానితో పరిస్థితి ఉద్రిక్తంగా తయారైంది

ఉదయంనుంచి ఎటీ బస్సులు తిరగడానికి రిక్షా కార్మికులు అడ్డుపడటంతో అవి అగి పోయాయని తెలుస్తోంది జరిగిన సంఘటనకు నిరసనగా రిక్షా కార్మికులు కూడా తమ బండ్లను నిలుపుదల చేశారు

రాష్ట్రంలో 42 లోక్‌సభ సీట్లు కాంగ్రెస్(ఐ)కి దక్కే అవకాశం: ముఖ్యమంత్రి నమ్మిక

బొంబాయి, జనవరి 1 వొత్త సంవత్సరాది, ఎన్నికలు ఏకకాలంలో రావడం లనందదాయకమనీ, దేశానికి మేల కలిగించే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా ఎం చెన్నారెడ్డి మాట్లాడుతుందని తాము ఆశిస్తున్నామని రెడ్డి పేరు ఇక్కడ చెప్పగా

ఆంధ్రప్రదేశ్‌లో 1978 లో మాదిరిగానే ఈసారు కూడా 42 పార్లమెంటరీ స్థానాలు కాంగ్రెసు [ఐ] అభ్యర్థులు గెలుచుకుంటారని డా చెన్నారెడ్డి ఎత్రికావిలేఖరులకు చెప్పారు

డా చెన్నారెడ్డి హైదరాబాదు నుంచి సాయంత్రం ఇక్కడకు వచ్చి, నగరంలో ఎన్నికల ప్రచార సభలలో ప్రసంగించారు బొంబాయిలోని వివిధ నియోజక వర్గాలనుంచి పోటీ చేస్తున్న లరుగురు కాంగ్రెస [ఐ] అభ్యర్థులతో కనీసం నలుగురు ఎన్నిక కాగల అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు

నగరంలో తెలుగు మాట్లాడే ప్రజలు విరివిగా వచ్చిన ఒక సభలో డా చెన్నారెడ్డి ప్రసంగించారు

పార్టీ అభ్యర్థుల ఎంపికలో కేంద్రనాయకత్వం జోక్యం కల్పించుకోనలేదనీ, నా జాబితాలో ఉన్న అభ్యర్థులందరికీ ఎలాంటి మార్పు లేకుండా శ్రీమతి గాంధి టిక్కెట్లు ఇస్తారనీ, డా చెన్నారెడ్డి తెలిపారు ఆ తరువాత శ్రీమతి గాంధి హైదరాబాదువచ్చినప్పుడు అభ్యర్థులందరూ ప్రజాసేవకు అంకితమైన వారనని తెలుసుకున్నారని, అభ్యర్థుల ఎంపిక విషయంలో లభించిన అభిప్రాయ భేదాలు వచ్చాయన్న "కొంచెం అసంతృప్తికూడిన వార్తలు ఎన్నిదూరాలు చేరాయనీ ఆయన అన్నారు

హైదరాబాదులో ఇటీవల ఎంపికచేసిన మతకలహాలను ప్రస్తావించి అవి కొన్ని గంటలసేపు మాత్రమే వినపడినాయని, ముఖ్యమంత్రి చెప్పారు మేవ్ నగరం వర్గం ఎక్కువగా నివసిస్తున్నారు దుండగులు ప్రయోజనం పొందకుండా నిరోధించడానికి కర్ఫ్యూ విధించామనేమ కారులో నెట్టి ఆ ప్రాంతంనుంచి తరలించామనీ అంతా ప్రశాంతంగా ఉన్నదనీ సత్రికలలో వచ్చిన కొన్ని వార్తలు అతిశయోక్తులు అని కూడా ఆయన చెప్పారు

పోలింగ్ రోజు వాహనాలు క్రమబద్ధం చేసే చర్యలు: ఎన్నికల సంఘం సూచన

న్యూఢిల్లీ, జనవరి 1 ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఓటర్లను పోలింగు కేంద్రాలకు తీసుకువెళ్లే వ్యక్తుల ఎలాంటి లాభాపేక్షలేకుండా ప్రయోజనంకోసం ఉపయోగించుకోవడం నిషేధించబడింది

పోలింగు కేంద్రాలకు వెళ్లడానికి వాహనాలు ఉపయోగించవచ్చు అలాగే వాటిని కేటాయించడం బాధ్యతను తీసుకునేవారు వాహనాలను కూడా ఏమీ నిషేధాలు పెట్టబోవు

అభ్యర్థులు, వారి కార్యకర్తలు ఉపయోగించే వాహనాల నమోదు మరియు వాహనాలన్నీ పోలింగ్ ప్రాంతాలో తిరగడానికి ముందుగా అనుమతి తీసుకుని తిరగాలి

పర్మిట్లు మంజూరు చేసే సందర్భంలో ఎలాంటి ఇబ్బంది జరగకుండా గమనించి వీరికి స్వేచ్ఛను, వాహన స్థితిలో పర్మిట్లు మంజూరు జరగాలని ఎన్నికల కమిషనర్ సూచించారు

పోలింగ్ కేంద్రాలకు వెళ్లడానికి వాహనాలు ఉపయోగించవచ్చు అలాగే వాటిపైయిన ప్రయోజనంకోసం ఉపయోగించకుండా నిరోధించడానికి కర్ఫ్యూ విధించాము నేను కారులో వెళ్లి ఆ ప్రాంతంనుంచి సంచరించాను అంతా ప్రశాంతంగా ఉన్నదని సత్రికలతో వచ్చిన కొన్ని వార్తలు అతిశయోక్తులు అని కూడా ఆయన చెప్పారు

బొంబాయి, జనవరి 1 రెండు ధరలుక్కడ రెండు ఒక్కసారిగా ఒకోకు ఎరువందలఅరవయి రూపాయల మేరకు పెరిగిపోయి చరిత్రలో నిలిచింది ఒకో రెండుధరలుపుడు నాలుగువేల నూరుపెరిగింది రూపాయలయింది రెండు ఎన్నటి ముగింపు ధర నూరుపాలు తాలు ఎండు నల్లని రెండువేలరూపాయలు బంగారం ధర చాలా పెరిగింది

మంగళవారం మధ్యాహ్నం 11 30 గం కు విజయవాడ గాంధి మున్సిపల్ హైస్కూలు ఆవరణలో ఎనిమిదో వాయుకుడు, మాజీ కేంద్రమంత్రి శ్రీ అద్వాని ప్రసంగించినప్పటి చిత్రం

ప్రజాస్వామ్యానికి మళ్లీ ముంచుకుని వస్తున్న ప్రమాదం: అద్వానీ హెచ్చరిక

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, జనవరి 1 1975 లో దేశంలో ప్రజాస్వామ్యానికి ఏ రకమైన ప్రమాదం నిర్మాణమైందో, అలాంటి ప్రమాదం నేడు మళ్లీ ముంచుకొస్తుందని, కేంద్ర మాజీమంత్రి, జనతాపార్టీ నాయకుడు శ్రీ ఎల్ కె అద్వాని పేర్కొన్నారు

గాంధి మున్సిపల్ హైస్కూలు ఆవరణలో మిట్టమధ్యాహ్నం రెండు వారంగంటలకు ప్రసంగిస్తూ, యింత్రప్పటికీ, ప్రజాస్వామ్యమే లక్ష్యమే మళ్లీ ప్రమాదం ముందున్న సమస్య అని, 1977లో మాదిరిగానే విజ్ఞతతో వ్యవహరించి ఓటు చేసి, ప్రజాస్వామ్యం కొనసాగేట్లు చేయాలని శ్రీ అద్వాని విజ్ఞప్తి చేశారు

గత 3 దశాబ్దాలలో ఎన్నడూ ఒకగంట రిలిలో ఈ ఎన్నికలు జరుపకుండా వచ్చివచ్చాయని అయన అన్నారు

ఎలయవాడలో డా కె ఎల్ రావు వంటి ప్రముఖ ఇంజనీర్ పోటీ చేయడం ఎంతో ముదావహమని, జనతాపార్టీ మంచిపాలన చేకూరిస్తుందని ప్రజలందరు ఆయనకు ఓటు చేయాలని శ్రీ అద్వాని అర్థించారు

1969 లో కాంగ్రెస్ విడిపోయి, ఇందిరాగాంధి మంత్రి 210 సభ్యులను పదిమంది సభ్యులు అప్పటి రాష్ట్రపతి శ్రీమతి గాంధి రాజీనామా చేయవలసి వచ్చింది, 275 మంది సభ్యుల మంత్రి జనతాపార్టీ ప్రభుత్వాన్ని ఎలక్ట్రాల్ ఫర్మాలిటీ చేయడంతో ప్రజలు ఇందిరాగాంధి ఆధ్వర్యంలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీకి, శ్రీ జగజీవన్‌రామ్‌కు పెద్ద ఎత్తున ఓటు వేశారని, శ్రీ అద్వాని వివరించారు

గాంధి మున్సిపల్ హైస్కూలు ఆవరణలో మిట్టమధ్యాహ్నం రెండు వారంగంటలకు ప్రసంగిస్తూ, యింత్రప్పటికీ, ప్రజాస్వామ్యమే లక్ష్యమే మళ్లీ ప్రమాదం ముందున్న సమస్య అని, 1977లో మాదిరిగానే విజ్ఞతతో వ్యవహరించి ఓటు తాము ఓటు చేసి, ప్రజాస్వామ్యం కొనసాగేట్లు చేయాలని శ్రీ అద్వాని విజ్ఞప్తి చేశారు

గత 3 దశాబ్దాలలో ఎన్నడూ ఒకగంట రిలిలో ఈ ఎన్నికలు జరుపకుండా వచ్చివచ్చాయని అయన అన్నారు

ఎలయవాడలో డా కె ఎల్ రావు వంటి ప్రముఖ ఇంజనీర్ పోటీ చేయడం ఎంతో ముదావహమని, జనతాపార్టీ మంచిపాలన చేకూరిస్తుందని ప్రజలందరు ఆయనకు ఓటు చేయాలని శ్రీ అద్వాని అర్థించారు

1969 లో కాంగ్రెస్ విడిపోయి, ఇందిరాగాంధి మంత్రి 210 సభ్యులను పదిమంది సభ్యులు అప్పటి రాష్ట్రపతి శ్రీమతి గాంధి రాజీనామా చేయవలసి వచ్చింది, 275 మంది సభ్యుల మంత్రి జనతాపార్టీ ప్రభుత్వాన్ని ఎలక్ట్రాల్ ఫర్మాలిటీ చేయడంతో ప్రజలు ఇందిరాగాంధి ఆధ్వర్యంలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీకి, శ్రీ జగజీవన్‌రామ్‌కు పెద్ద ఎత్తున ఓటు వేశారని, శ్రీ అద్వాని వివరించారు

ఢిల్లీపాయలు డిసెంబరు 79 లో కిలో బదు రూపాయలు లమ్ముతున్నాయి గనుక తనకు వోటు చేయవలసిందిగా ఇందిరా కాంగ్రెస్ పేపర్లలో ప్రకటనలు వేసుకొంటున్నదని, 77, 78 డిసెంబర్ మాసాలనాటి పెట్రోలు ఎందుకని ఉదహరించలేక పోయిందని ఆయన ప్రశ్నించారు

స్పుడు ధరలు పెరగడానికి శ్రీ చరణ్ సింగ్ కారణమని, ఆయన పదిపాలన ప్రారంభమయ్యాక ఆర్థిక పరిస్థితి దిగజారిపోయిందని, ప్రస్తుత లక్ష్యస్థితికి కారణం శ్రీమతి గాంధి, శ్రీ చరన్‌సింగ్ ఇరువురు కూడా కారణమని శ్రీ అద్వాని వివరించారు

డా ఎం వి రామారావు, శ్రీ ఆర్వాడి యిద్దనారాయణ, ప్రభాకరు లప్పారావు, ప్రభాకరవెంకటేశ్వరరావు ప్రభృతులు వేదికపై ఉపన్యసించారు

బందరు సభలో అద్వానీ విజ్ఞప్తి

[ప్రతిలో ఎలమర్రు]

బందరు, జనవరి 1 మరో ఉదయం 1947 నుండి ఎన్నికలు జరుగుతూనే వచ్చాయి 1980 లో మరో ఈ ఎన్నికలు ప్రత్యేకత ఏంటి ఇది ఎలక్షన్ కాదు ఎన్నికలు జరుగుతున్నాయని గాని ప్రజలు గుర్తించారని ఆ కేంద్ర మాజీమంత్రి శ్రీ ఎల్ కె అద్వాని చెప్పారు

1979 నే ప్రజలు గమనించారు ప్రజలు ఎన్నికలు జరుగుతున్నాయని గుర్తించారు

(మిగతా 4 వ పేజీలో)

అమ్మకము

డిశంబరు ఆఖరు కాబట్టి బాంబేలో కొన్ని కంపెనీలో బి. క్లాస్, సి. క్లాస్ సన్ మైకా 2 లారీలు కొని ఉన్నాము. 8'×4' సైజు రు.30/- నుంచి రు.150/- వరకు, ఎన్ని వేల షీట్లు కావాలన్నా ఇవ్వగలవారము. ఎక్కువగా కావలసినవారు తమ అడ్రసు తెలుప ప్రార్థన. నవరంగ్ ఇండస్ట్రీస్ నవరంగ్ టాకీస్‌వద్ద, విజయవాడ—2.

జ్యోతిష్యం

విద్య విచ్ఛిన్నం, ఉద్యోగ చిక్కులు, వ్యాపార నష్టములు, కోర్టు చిక్కులు, ఋణబాధలు, వివాహ ఆటంకములు, ప్రేమభంగం, సంతానదోషము, అనారోగ్యం మొ. సమస్యలతో బాధపడు వారు మాకు వివరంగా (వ్రాస్తూ, 50 పైసల స్టాంపు లున్నూ పూర్తి పేరు, వ్రాసే పైన, వ్రాసి పంపితే — శక్తి ప్రశ్న ద్వారా తగిన సలహాను శాంతిచేయు విధానమును వ్రాసి పంపగలము.

ఎస్. పి. షరీఫ్, M.A., జ్యోతిష్యులు
నరసక్కట్టు, నరసరావుపేట, గుంటూరు జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ మరియు పవర్ (ప్రాజెక్ట్ వింగ్) డిపార్టుమెంటు

శ్రీ రామసాగర్ ప్రాజెక్ట్

టెండరు ప్రకటన

నెం. 6/ఎ. పి. డి. జె/79—80 తేదీ: 20—12—79

దిగువ తెలిపిన పనులకు (మెటీరియల్స్) సరఫరాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోగల ప్రముఖ సంస్థల (సరఫ్రు) నుండి దిగువ సంతకం చేసినవారిచే 24—1—1980 న తేది మధ్యాహ్నము 15.30 గంటల వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదే రోజున 16.00 గంటలకు తెరువబడును.

పనుల పేరుకు (మెటీరియల్) సం. వివరము	ధరావతు సైకము	టెండరు షెడ్యూల్ ఖరీదు (వాపస్‌ఇవ్వబడనిది) సర్వీస్ టాక్స్‌తో సహా	రేట్ కాంట్రాక్ట్ గడువు
1. ఇ. యమ్. ఇ. స్పెసిఫికేషన్ స్థలం "458—1941" మేరకు ఇరవై జాలి ఆర్ సి సి పైపులు ఖరీదు కాలువ	రు. 3.750	రు. 20.86	1979—80

1. కాంట్రాక్ట్ పత్రము— 1979—80 సంవత్సరములకు శ్రీ రామసాగర్ ప్రాజెక్ట్ (పోచంపాడ్ ప్రాజెక్ట్) పరియారో పనులలో ఉపయోగపడుటకు పైపులు (మెటీరియల్) సరఫరాకు రేటు— కాంట్రాక్ట్.
2. టెండరు డాక్యుమెంట్ కొరకు పంపే దరఖాస్తులతోటి డాక్యుమెంట్ ఖరీదును నెట్లాంటి మొత్తాన్ని బ్యాంకు డిమాండ్ డ్రాఫ్టును జనవరి 10—1—80 లోగా పంపాలి. పైన పైన్నిన్న ఏ బిడ్ ఆకౌంట్ ఆఫీసర్ జూరాలపేరిట స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఖైరతాబాద్ నెట్లాంటి. టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడవు.
3. దిగువ పనులకు మేమోరి కార్యాలయములో టెండరు డాక్యుమెంట్లను మరి వేయు రోజులో దాదాపు పనులు టెండరు షెడ్యూళ్ళు 17—1—1980 నుండి 18.1.1980 వరకు పనిచేయు రోజులలో కార్యాలయపు వేళల్లో సరఫరా చేయబడును.
4. ధరావతు సైకము, వర్కర్ పెర్మిట్ టిపాజిట్ చెల్లింపునకు సంబంధించిన ఇతర వివరాలు ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ మరియు పవర్ (ప్రాజెక్ట్ వింగ్) డిపార్టుమెంట్ నిబంధనల ప్రకారము. వీటిని టెండరు డాక్యుమెంట్లలో చూసుకొనవచ్చును. ఏ ఇతర సమాచారాన్నైనా దిగువ సంతకం చేసిన వారి కార్యాలయమునుండి పని చేయు రోజులలో తెలుసుకొనవచ్చును.
5. పెట్టి కాలములు చూసుకుని టెండరు లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు హక్కు దిగువ సంతకము చేసినవారికి కలదు.

వి. బాలబ్రహ్మం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
సివిల్ స్టోర్స్ డివిజన్,
డయోర్‌హౌస్, జగిత్యాల్.

డయోర్ కోడ్ 505455.
జగిత్యాల్,
తేది: 20.12.1979

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్త్ అండ్ మునిసిపల్ ఇంజనీరింగ్ శాఖ

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (పి. హెచ్.) వారి కార్యాలయం, హైదరాబాద్ వాటర్ వర్క్స్, డివిజన్ నం. I
మూసారంబాగ్ రోడ్డు, హైదరాబాద్—500012
(కోడ్—46274,)

చిట్ టెండరు

No D3/HWWI/79-80/DB/4554 తేది: 20—12—1979

రిజిస్టరైన వంట్లు మరియు కాంట్రాక్టర్లనుండి సీలు చేసిన టెండర్లు తేదీ: 7—2—1980 వారు మ. 3 గం లకు లూ క్రింది పంతకందారులచేగాని లేదా వారిచే నియమించబడిన వారిచేగాని అందుకోబడును. పదరు టెండర్లు అదే రోజున సా. 3.30 గం. లకు తెరువబడును.

క్ర. సం.	పని పేరు మరియు మొత్తం	కాంట్రాక్టు విలువ	ధరావతు	దరఖాస్తు చేరవలసిన తేది	టెండరు షెడ్యూలు అందించుతేదీలు
1	2	3	4	5	6
1.	ఉస్మాన్‌సాగర్ వర్క్ డివిజన్, హైదరాబాద్ నందు పంపు రూముల కొరకై అస్థిమానక సమయాల్లో పనులు చేసి భిగించుట	రు. 50000	రు. 1250	23.1.80	24.1.80 నుండి 30.1.80 వరకు

నిబంధనలు:—(1) పని వివరాలతో నిబంధనలతో కూడిన టెండరు అంగీకరింపబడును.
(2) టెండరు షెడ్యూళ్ళు రు. 5—15 (అయిదు రూపాయలు మరియు పదిహేను పైసలు మాత్రం) లకు చలాన దాఖలుపర్చి లూ కార్యాలయంనుండి పొందవచ్చును. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌పందు లూ క్రింది హెడ్ ఆఫ్ అకౌంట్సుకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. హెచ్. హైదరాబాద్ వాటర్ వర్క్స్ డివిజన్ నం—1, హైదరాబాద్—500012 పి. పి. వారి పేర్లు చెల్లించినట్లు చలాను పొందవలెను. ఈ సొమ్ము ఎటి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

హెడ్ ఆఫ్ అక్కౌంట్స్—882— Cash Remittances Adjust III Other Remittances Items adjustable by P. W. D

(3) టెండరు పనికి ధరావత్తును తెలియచేయలెను. ధరావత్తును లూ క్రింది హెడ్ ఆఫ్ అకౌంటుపకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. హెచ్. హైదరాబాద్ వాటర్ వర్క్స్ డివిజన్ నం—1, హైదరాబాద్—500012 పి. పి. వారి పేర్లు చెల్లించినట్లు చలాను పొందవలెను. ఈ సొమ్ము ఎటి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

హెడ్ ఆఫ్ అక్కౌంట్స్—848 — Civil — Deposit. — P. W. D. Deposits

(4) టెండరు షెడ్యూలుపందు రేట్లను అంకెలయందు మరియు అక్షరముల యందు తెలుపవలెను.
5) ఈ డిపార్టుమెంటుపందు సంతృప్తికరంగా పూర్తి చేసిన పనుల సంఖ్యను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే పరిశ్రమైన విధంగా నిర్ణయించి జత పర్చవలెను.
(6) డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్‌పందు రిజిస్టరైనవు సంస్థలు పదరు నిదర్శన పత్రమును టెండరుతో జతపర్చవలెను.
(7) ఏ కారణం తెలియజేయకనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లనూ తిరస్కరించుటకు లూ క్రింది సంతకందారు అధికారం రిజర్వు చేసికొనియున్నారు.
(8) టెండరు షెడ్యూలుపందుతెలపబడిన రేట్లు మాత్రమే అంగీకరించబడును.

(సం) ఎస్. గణపతి,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. హెచ్.
హైదరాబాద్ వాటర్‌వర్క్స్ డివిజన్ నం. I.

DIPR No. 1261/C2/Advt/79

ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ

ప్రాజెక్టు డివిజను ; వరంగల్

వేలము నోటీసు

స్థాంటేసును కూపులమంది తీయబడిన 1500 ఘ.మీ. టేకు మరియు మామిడి జాతి కలప మరియు 8000 ఘ.మీ. వంట చెరకు కార్పొరేషన్ కలప డిపో, ఎటూర్ నగరంలో 28.1.80 తేదీన ఉదయం 9 గంటలకు బహిరంగముగ వేలము వేయబడును. కలప కార్పొరేషన్ డిపోలో వున్నది. వంట చెరకు లాట్లు కూపులవద్ద వున్నవి. కొనదలచిన వారు సరకును తనిఖీ చేసికొనవచ్చును. వేలము వివరములకు డిపో మేనేజరు, ఎటూర్ నగరం వారినిగానీ, ప్రాజెక్టు ఆఫీసరు, వరంగల్లు వారినిగానీ అడిగి పొందవచ్చును.

(సం) వి. జానకిరావు నాయుడు,
ప్రాజెక్టు ఆఫీసరు,
ఆంధ్రప్రదేశ్ ఆటవీ అభివృద్ధి సంస్థ—హనుమకొండ (వరంగల్లు)

DIPR No. 215/C4/Advt/79

మోగల్లు గ్రామ పంచాయితి

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరము తాలూకా మోగల్లు గ్రామ పంచాయితీకి కావలసిన R. C. C. పైపులు సప్లయి చేయుటకు గాను ఆ ప్రాంతపు కంపెనీలనుండి సీలు చేయబడిన టెండర్లు 9—1—1980న సం.ము బుధవారము సాయంత్రము మూడు గంటలవరకు యీ గ్రామ పంచాయితి కార్య నిర్వహణాధికారిచే స్వీకరించబడును. పదరు టెండర్లు అదేరోజు సాయంత్రము 3—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ఇతర విషయములు వలయువారు ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును.

టెండరు డిపాజిట్టు—రు. 50—00

భూపతిరాజు రామచంద్రరాజు,
కార్యనిర్వాహణాధికారి.

విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్

విశాఖపట్నం

ఇంజినీరింగ్ డిపార్టుమెంటు

టెండరు నోటీసు

No OH / SFH / 13/79 Dt: 21.12.79

గ్రోయన్ నెం. II మరియు రిక్లమేషన్ బండ్ మధ్యగల పరమట మరియు రిక్లమేషన్‌బండ్ యొక్క పశ్చిమవైపు గ్రోయన్ నెం. II రోడ్‌వరకు కాంక్రీటు చేయు పనికిగాను అనుభవం గల కాంట్రాక్టర్ల నుండి సీలు చేసిన టెండర్లు నిర్ణీత ఫారములో మధ్యాహ్నము 2—00 గంటలవరకూ కోరబడుచున్నవి.

1. అంచనావిలువ రూ. 4,30,046.
2. ధరావత్తు సొమ్ము రూ. 10,755
3. టెండర్లు తెరువబడుతేదీ మరియు సమయం. ది. 18.1.1980 మ. 2 గం.లు సేపు
4. టెండరుపత్రములు జారీచేయుటకు ఆఖరుతేది ది. 12.1.1980
5. టెండరు పత్రములకై అభ్యర్థనలు చేరవలసిన ఆఖరు తేది. ది. 9.1.1980
6. అర్హత : పోర్టుట్రస్టు 1వ తరగతిలో చేరివుండి పై తరహా పనుల నిర్మాణంలో అనుభవం గల కాంట్రాక్టర్లు.
7. టెండరుపత్రముల ఖరీదు. రూ. 100
8. —డిటో— —పోస్టుద్వారా— రూ. 110
9. చెల్లింపు ఎస్. ఏ. మరియు సి.ఏ.ఒ.— విశాఖపట్నం పోర్టుట్రస్టు, విశాఖపట్నం, అలోకేషన్ 778/052/001

టెండరు ఫారములు సిద్ధంచేయుటకు గాను రొక్కపు రసీదు ఒరిజినల్‌ను దాఖలు పర్చవలెను. చీఫ్ ఇంజినీర్ ఇష్టానుసారం టెండరుపత్రములు జారీ చేయబడును.

చీఫ్ ఇంజినీర్.
విశాఖపట్నం పోర్టు ట్రస్టు.

భారత ఆహార సంస్థ

రీజినల్ ఆఫీస్ : ఎ. పి. హౌసింగ్ బోర్డు బిల్డింగ్, ముషీరాబాద్ రోడ్, హైదరాబాదు—500 001.

రవాణా కంట్రాక్టర్ల నియామకం

ఆంధ్రప్రదేశ్‌లోని ఈ క్రింది ఫుడ్ కార్పొరేషన్ స్టోరేజ్ యూనిట్ / గిడ్డంగులలో రోడ్డుద్వారా ఆహారధాన్యములు / ఉప—పుత్పత్తులు మోదలగునవి రెండు సంవత్సరములకాలము రవాణా చేయుటకు, కంట్రాక్టర్లను నియమించుటకు వేరువేరు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	పెంటు పేరు	ధరావతు	సెక్యూరిటీ డిపాజిట్	టెండరు ఫారంలుజారీ చేయుతేది	టెండర్లు స్వీకరించు మరియుతెరువబడు తేది
1.	2.	3.	4.	5.	6.
1.	సెంట్రల్ వేర్‌హౌసింగ్‌కార్పొరేషన్, సారంగపూర్/పి.ఎం.ఆర్. వోపన్ కాంప్లెక్స్, సారంగపూర్ / కంటోన్మెంట్ నుండి ఎల్.ఎన్.పి.ఎన్.రైస్ మిల్ మునిపల్లెకు మరియు ఇరువైపులకు. టెండరు : ఇ25 [238] 79—కాంట్రాక్టు.	రు. 2,250	రు. 11,250	16.1.80	17.1.80.
2.	సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, సారంగపూర్ / వోపన్‌కాంప్లెక్స్, పి.ఎం.ఆర్. సారంగపూర్ నుండి ఎల్.ఎన్.పి.ఎన్. రైస్ మిల్ అయిలాపూర్‌కు మరియు ఇరువైపులకు. టెండరు : ఇ25 [240] 79—కాంట్రాక్టు.	3,180	15,900	9.1.80	10.1.80.
3.	ఒకకేంద్రం నుండి మరియొక కేంద్రమునకు మరియు రెవిన్యూజిల్లా వెలుపలకు / ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, శ్రీకాకుళం : టెండరు : ఇ25[241] 79 కాంట్రాక్టు.	1,920	9,600	21.1.80	22.1.80.

టెండరు ఫారంలు [ఇతరులకు మార్చుకోవరాదు] ఒక్కొక్క ఐటం వనికి రు.15—71 [తిరిగియివ్వబడదు] వంతున రొక్కము/ మనియార్డరు ద్వారా చెల్లించి, పైన [5]వకాలంలో సూచించిన విధముగా అన్ని వనిరోజులలోనూ ఉ. 11 గం.సా.4 గం.మధ్య సీనియర్ రీజినల్ మేనేజర్, ఫుడ్‌కార్పొరేషన్‌వారినుంచి పైఅడ్రసునుండిలేదా ఐటంనెం. 1, 2లు, జిల్లామేనేజర్, ఫుడ్‌కార్పొరేషన్, నిజామాబాద్ వారినుంచిన్నీ మరియు ఐటం నెం.3, జిల్లామేనేజర్ ఫుడ్‌కార్పొరేషన్, శ్రీకాకుళం వారినుంచిన్నీ పొందవచ్చును.

భర్తీచేసిన టెండర్లు, సెంటరుపేరును స్పష్టముగా వ్రాసి, పైన [3]వ కాలంలో సూచించిన విధముగా ధరావతును ఏదేని షెడ్యూలుబ్యాంకుపై "Food corporation of India, Hyderabad" వారిపేర్ల తీసుకొన్న డిమాండు డ్రాఫ్టుగా జతపర్చి, సీనియర్ రీజినల్ మేనేజర్, ఫుడ్‌కార్పొరేషన్‌వారికి పైఅడ్రసుకు పైన[6]వకాలంలో సూచించిన తేదీలతో సా. 3 గంటలకుగాని, ఆలోపుగాగాని అందునట్లు పంపవలెను. పదరు టెండర్లు ఆదేరోజు సా. 3—30 గంటలకు తెరువబడును. ధరావతు చెల్లించని మరియు సరతులలో కూడిన టెండర్లు నిరాకరించబడును. ధరావతు రొక్కము / చెక్కు రూపంలో అంగీకరించబడదు. విజయం పొందిన టెండర్లు పైన [4]వ కాలంలో సూచించిన విధముగా సెక్యూరిటీ డిపాజిట్‌లో 50 శాతంను ఒకే మొత్తమును నిర్ణీత సమయంలోగా చెల్లించుటకునూ, మిగతా 50 శాతంను ఈ కాంట్రాక్టును సంబంధించిన ప్రతి అనుమతించబడిన బిల్లునుండి 5శాతం వంతున మినహాయించుటకు వీలు కల్పించబడినది. సీనియర్ రీజినల్ మేనేజర్.



జలగం విమర్శ

ఓటమి భీతితో పార్టీ ఫిరాయించినకేసు

మాచర్ల, జనవరి 1 : మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు డిసెంబరు 27న నర్సారావుపేట నియోజక వర్గంలోని అనేక గ్రామాలలో పర్యటించి ఎన్నికల బహిరంగ సభలలో ప్రసంగించారు.

నోడిపోతాననే భయంతో, పీఠికి తనంతో పార్టీ ఫిరాయించిన శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి రాష్ట్రాన్ని అపకీర్తిపాలు చేశారని శ్రీ జలగం వెంగళరావు మాచర్ల పార్క్ సెంటర్‌లో జరిగిన సభలో విమర్శించారు.

శ్రీమతి గాంధి స్వప్రయోజనాల కోసం బాబుకపు సోషలిజం కబుర్లతో అంచగొండి ప్రభుత్వాలను ప్రోత్సహిస్తూ, ఫిరాయింపుదారులకు ఆశ్రయమిస్తూ దేశాన్ని సర్వ నాశనం చేస్తున్నారని ఆయన నిశితంగా విమర్శించారు.

పేదలంతా మిత్ర పక్షాల అభ్యర్థి శ్రీ పోపూరి బ్రహ్మానందంను గెలిపించాలని ఆయన కోరారు.

పదవీ వ్యామోహంతో దొడ్డి దోవన అధికారంలోకి జొరబడి, పెండింగ్‌లోనున్న పారిశ్రామిక లైసెన్సులు మంజూరు చేసి, అధిక ధనార్జన చేసిన వ్యక్తి వోట్ల కోసం మళ్లీ వస్తున్నాడని లోకేదల్ నాయకుడు శ్రీ జొగర్లమూడి చంద్రమవులి హెచ్చరించాడు.

మధ్య దళారీల దోపిడి మూలంగా రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని సి.పి.ఐ. నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణప్పా అన్నారు.

నబకు మాచర్ల తాలూకా అధ్యక్షుడు శ్రీ పోలూరి పూర్ణరావు అధ్యక్షత వహించాడు.

సభలో శ్రీ నల్లపాటి కోటయ్య, శ్రీ కోట సైదయ్య, శ్రీ మందపాటి నాగిరెడ్డి ప్రసంగించారు.

పట్టణ సి.పి.ఐ. నాయకులు శ్రీ తిరునగరి రామానుజయ్య వందన సమర్పణ చేశారు.

ఈపూర్ సభ

శ్రీ బ్రహ్మానందరెడ్డి మూలాన్ని కాంగ్రెసు ముక్కలైందని శ్రీ జలగం వెంగళరావు ఈపూరులో జరిగిన బహిరంగ సభలో పేర్కొన్నారు.

సభకు శాసనసభ్యుడు శ్రీపూల సుబ్బయ్య [సి.పి.ఐ.] అధ్యక్షత వహించారు.

సర్వశ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, షరీఫ్, చప్పిడి వెంగయ్య, కాటూరి నారాయణస్వామి, పాపిరెడ్డి ప్రభృతులు వేదికనలంకరించారు.

డాక్టర్ చెన్నారెడ్డి హయాంలో రాష్ట్రంలో మున్నెన్నడూ లేని విధంగా ఆశాంతి, అలజడులు జరుగుతున్నాయనీ, ఎటు చూసినా నమ్మెలు జరుగుతున్నాయని, అవినీతి విలయ నృత్యం చేస్తున్నదనీ శ్రీ జలగం విమర్శించారు.

పార్టీ ఫిరాయించిన శ్రీ బ్రహ్మానందరెడ్డికి వోటరు, గుణపాఠం నేర్పాలని వక్తలు కోరారు. [స్వ.వి.]

చీరాల జనాతా సభ విమర్శ

సుస్థిరత అంటే శ్రీమతి గాంధి కుటుంబపు శాశ్వతపాలన

[స్వకీయ విలేకరి]

చీరాల, జనవరి 1 : శ్రీ మధులిమాయే రస్యా పర్యటించి, అక్కడ నుంచి ధనం తెచ్చి పార్లమెంటు సభ్యులను కొన్నారని, దాని వలన పార్టీ ఫిరాయింపులు జరిగాయని, యిందులో రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవ రెడ్డికి కూడా భాగం ఉందని నిన్న రాత్రి యిక్కడ జనతా పార్టీ ఎన్నికల సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర జనతా పార్టీ నాయకురాలు శ్రీమతి జాషూడ హైమవతి ఆరోపించారు.

తల్లి కొడుకులిద్దరు ఉత్తర భారతంలో వోడిపోవటం ఖాయమని, మెడక్‌లో కూడా శ్రీమతి గాంధి వోడిపోతారని పరిశీలకులు అంటున్నారని ఆమె అన్నారు. శ్రీమతి గాంధి వెనుక గుత్త పెట్టుబడి దార్లు ఉన్నారని, వారి చేతుల్లోనే పెద్ద పత్రికలు ఉండటం వల్ల శ్రీమతి గాంధి గెలుస్తారని ప్రజలలో అపోహ కల్పిస్తున్నారని, జనతా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గూడ వారు జనతాకు సంబంధించిన వాటిని తగినట్లుగా ప్రచురించలేదని ఆమె ఆరోపణ చేశారు.

మనుష్యుల పేర్లతో పార్టీలుండటంలోనే శ్రీమతి గాంధి విరంకుశ వైఖరి కన్పిస్తున్నదని, ఆమె చెప్పే సుస్థిర ప్రభుత్వం అంటే, ఆమె గాని [శ్రీమతి గాంధి] ఆమె కుటుంబంలోని సభ్యులుగాని శాశ్వతంగా పాలించడమే నని శ్రీమతి హైమవతి విమర్శించారు. ప్రజల పార్టీయైన జనతాకు వోటు చెయ్యవలసిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

సభకు శ్రీ చి. సుబ్బారాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ నూనె ఉమామహేశ్వర రావు ఎన్నికల కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్ర జనతా నాయకులు శ్రీ రామాచార్యులు ప్రసంగిస్తూ, జనతా పరిపాలనలో ధరలు స్థిరంగా ఉన్నవని, దానికి సాక్ష్యం పంచదార, కిరోసిన్ ఆయిల్ ధరలేనని, అసులు మేరకు కిమ్మత్తు రద్దు చేశారని, వెనుకబడిన, వారి మైనారిటీల రక్షణకు సంఘం ఏర్పరచబడిందని, ఎరువుల కర్మాగారాల నిర్మాణానికి పూనుకొన్నదని, నిరక్షరాస్యుల నిర్మూలనకు బృహత్తర పథకం చేపట్టిందని అన్నారు. ఎమర్జన్సీ అత్యాచారాలు వివరిస్తూ అబాటి దుష్ట పరిపాలన కావాలో, ప్రజల సంక్షేమం చూసే జనతా పాలన కావాలో ప్రజలు తేల్చుకోవలసిందని ఆయన అన్నారు.

మాజీ పోస్టల్ కార్మిక నాయకుడు శ్రీ మద్దెల రామమూర్తి ప్రసంగిస్తూ కార్మికుల కష్ట నష్టాల్లో పాలు పంచుకునే శ్రీ ప్రగడ కోటయ్యను గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లా జనతా నాయకులు శ్రీ కె. ఎల్. ఎన్. మూర్తి జనతా ఆవిర్భావం, పతనం, జగజీవన్‌రామ్‌కు జరిగిన అన్యాయం వివరించారు. సర్వశ్రీ ఎన్. చంద్రశేఖర్, ఎన్. నాగయ్య ప్రభృతులుగూడ ప్రసంగించారు.

నిలదీసి ప్రశ్నలు వేస్తున్న గ్రామీణులు

ఐంటుమిల్లి, జనవరి 1 : దేశం స్వాతంత్ర్యం పొందాక నానాటికీ ప్రజల్లో చైతన్యం బాగా వచ్చినట్లు, తమ తమ గ్రామాలకు సంబంధించిన సమస్యలు గురించి, యింత వరకు జరిగిన అలక్ష్యం గురించి, పార్లమెంటు ఎన్నికల ప్రచారానికివచ్చిన నాయకులను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు నిలదీసి గట్టిగా ప్రశ్నించడం జరుగుతున్నది.

చెన్నూరు, పెదనకు కనీసం 4 బస్సులు అవసరమున్నా, ప్రస్తుతంలో రెండే అనుమతించడం కమలాపురం వంతెన [ఐంటుమిల్లి కాలువ మీద] మరమ్మతులో ఉండటంతో ఈ ప్రైవేటు బస్సులు పాన్నూరు వరకు నడవటం లేదని, ఈ ప్రాంతాల్లో సుమారు 10 వేల జనాభా ఉన్నారని, వీరిలో అధికులు నిత్యం పెదన, బందరు వెళ్లి రావలసి ఉంటుందని పంచాయతి సమితులు విధిడి రెండు దశాబ్దాలు దాటినా ఈ రూటు బాగు పడటం జరగలేదని, చెన్నూరు, కమలాపురం, కలవగుంటు, చేవెండ్ర, ముచర్ల గుంటకైపరం, కొంగంగవర్ల, పట్లమన్నాడు గ్రామ ప్రజల కనీస అవసరాల పట్ల అలక్ష్యం చేసినట్లు, పేద ప్రజానీకం పలు బాధలకు లోనవుతున్నారని, రైతులు, మధ్య తరగతి ప్రజానీకం కూడాకొన్ని ఏండ్లుగా అవస్థను పడుతున్నారని ముందు ఈ పనులు పూర్తిచేయించాల్సిందిగా ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఇందిరా కాంగ్రెసు నాయకులను గట్టిగా కోరుతున్నారు.

గతంలో సమితి అధ్యక్షులు ఏమి చేసినా మీ సమంజసమైన కోర్కెల విషయం ప్రభుత్వ దృష్టికి, అధికారుల దృష్టికి తెచ్చి వీలున్నంత వరకు త్వరగా జరిపించేందుకు కృషి చేస్తానని ఇం.కా. నాయకులు శ్రీ యార్లగడ్డ రామమూర్తి గ్రామాల్లోని వారికి నచ్చ చెబుతున్నారు.

—o:o—

సత్తుపల్లిలో ఎం. ఎల్. పార్టీ ప్రచారం

సత్తుపల్లి, జనవరి 1 : పార్లమెంటరేతర పోరాటంతోపాటు పార్లమెంటరీ పోరాటాలను సమన్వయం చేయడానికే భారత కమ్యూనిస్టుపార్టీ [మార్క్సిస్టు—లెనినిస్టు] ఈ లోక్‌సభ ఎన్నికలలో పాల్గొంటున్నదని ఆ పార్టీ నాయకుడు శ్రీ మాదల నారాయణస్వామి డిసెంబరు 27న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో పేర్కొన్నారు.

ఖమ్మం జిల్లా మార్క్సిస్టు— లెనినిస్టు నాయకులు శ్రీ ఎస్. సోమిరెడ్డి, శ్రీ బి. వెంకటేశ్వరరావులు కూడా మాట్లాడారు.

సభకు శ్రీ డి. సత్యం అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్

మంగళగిరి

టెండరు నోటీసు

మంగళగిరి రైల్వేస్టేషను నుంచి ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషను వారి మంగళగిరిలోని గోడౌన్స్‌కు, వివిధ కంపెనీల ఎరువులు ఎగుమతి, దిగుమతి మరియు రవాణా చేయుటకు సీలువేసిన టెండర్లు కావలెను. టెండరు ఫారమునకు రు. 20/— [వాపసుయివ్వబడనిది] ఈ క్రింది సంతకము చేసిన వారినుంచి ఉ. 9గం.ల నుంచి సాయంత్రము 5—30గం. వరకు ఆఫీసుపనిచేయు దినములలో పొందవచ్చును. టెండర్లు 1980వ సంవత్సరము జనవరి నెల 17వ తారీఖున సాయంత్రము 3గం.వరకు టెండరుఫారమునకు రు. 1000లు E M.D.తో స్వీకరించబడి తిరిగి అదేరోజు 3—30 గం. లకు వారి ఆఫీసునందు వారిచే అప్పటికి హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

కాంట్రాక్టు పదవీకాలము మరియు నియమించుటకు తిరస్కరించుటకు మేనేజింగ్ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్‌వేర్ హౌసింగ్ కార్పొరేషన్, హైదరాబాదు వారికి అధికారము గలదు.

వి. శేషిరెడ్డి,
వేర్‌హౌస్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషను, మంగళగిరి.

మంగళగిరి,
తేది 31—12—1979.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 36/DEN/II

ఈ క్రింద తెలియజేసిన పనికి సీలువేసిన టెండర్లను 21—1—80 తేది సా. 3.00 గంటలవరకు స్వీకరించి అదేరోజు సా. 3—30 గంటలకు తెరువబడును.

వ.నెం.	పని వివరము	పని సుమారు విలువ	ధరావతు మొత్తం.
1.	హాస్టేట — ప్రయాణికులకు తలపెట్టిన సౌకర్యముల పనులు. [1] రిజర్వేషన్ ఆఫీసు, క్లోక్‌రూమ్, కవుంటరు నిర్మాణము. [2] స్టేషన్ భవనమునకు ముందు ఆర్. సి. సి. వరండా (Canopy) నిర్మాణము. [3] స్టేషన్ భవనమునకు ముందు పైపున గల పిట్టగోడను ఎత్తు పెంచుట. [4] హెచ్చు తరగతుల వెయిటింగ్ రూములకు ఆర్. సి. సి. రూఫింగ్ ఏర్పాటు చేయుట. [5] రిఫ్రెష్‌మెంటు రూముకు ప్రస్తుతం గల మంగుళూరు పెంకుల కప్పుస్థానే ఆర్.సి.సి. రూఫింగ్ ఏర్పాటు చేయుట.	రు. 1,50,000	రు. 3,800

గమనిక:— పై పనుల విలువలో, కంట్రాక్టర్ల భర్తుత్తో స్టీల్‌ను సరఫరా చేసి ఉపయోగించవలసి వుంటుంది.

టెండరు ఫారములను డివిజనల్ మేనేజర్ [వర్క్స్] ద.మ. రైల్వే, హుబ్లీ వారి నుంచి 18.1.80 సా.5 గంటలవరకు రు.10 [స్వయంగా ఫారములు తీసుకొనుటకు] వంతున చెల్లించి [పోస్టుద్వారా పొందుటకు రు. 15/— లను చెల్లించవలెను] పొందవచ్చును. టెండరుఫారముల ఖరీదును డివిజనల్ క్యాషియర్ [పే] దక్షిణ మధ్యరైల్వే, హుబ్లి లేదా దక్షిణమధ్య రైల్వేలోని ఏ స్టేషనుమాస్టరుకైనను చెల్లించి, రసీదును ఈ క్రింది సంతకపుదారునికి పంపవలెను. ఈడబ్బు తిరిగి యివ్వబడదు. ధరావతు చెల్లించుటకు ఆఖరుతేది 21.1.80 మ. 12—00 గంటలు. టెండర్లను పోస్టుద్వారా పొందదలచిన వారు, తమ అభ్యర్థనలను ఈ క్రింది సంతకపుదారునికి 12.1.80 మ. 12—00 గంటలలోగా పంపవలెను. టెండరుఫారములతో కాంట్రాక్టు సాధారణ నిబంధనలు సరఫరా చేయబడవు. ఇవి కావలసినవారు రు. 10 లను స్వయంగాచెల్లించి గాని లేదా రు. 15 లు చెల్లించి పోస్టుద్వారా గాని పొందవచ్చును. ఈ ఆఫీసులో సరఫరా ఎట్టి చెల్లింపులు అంగీకరించబడవు.

డివిజనల్ రైల్వే మేనేజరు (వర్క్స్)
హుబ్లి.

Pub. 386 / 79-80

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

APSRTC

చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్
ముషీరాబాద్, హైదరాబాదు—20
14 డిశంబర్ 1979.

POCI/Dis/55—8/10/78—79

హైదరాబాద్, విజయవాడ, మరియు కడప వద్ద స్క్రాప్ సామగ్రి మరియు వాహనముల

టెండర్ - కం - వేలం అమ్మకం.

టెండర్-కం-వేలం క్రింద గల అయిటములు

పిస్టన్లు, రేడియేటర్లు

శ్రీమతి గాంధి పునరుద్ఘాటన

కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం అవశ్యకత

లక్నో, జనవరి 1 : దేశం ఈనాడు ఎదుర్కొంటున్న సమస్యలను సవాళ్లను నివారించేందుకు కేంద్రంలో పటిష్టమైన సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అవసరమని కాంగ్రెస్ (ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

లక్నో లోక్‌సభ నియోజక వర్గంలోని కుందర్కీలో ఆమె నిన్న ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ, జనతా, లోక్‌దల్ ప్రభుత్వాలలో ప్రజల సమస్యలు బాధాకరమైన విధంగా వున్నవని, అన్ని రంగాలలోను దేశం వెనుకబడిందని ఆమె అన్నారు.

శ్రీమతి గాంధి రాయ్‌బరేలి వెడుతూ, జైపూర్‌నుంచి నిన్న ఇక్కడకు వచ్చారు. జనవరి మూడవతేదీన రాయ్‌బరేలీలో పోలింగు జరుగుతుంది. శ్రీమతి గాంధి రాయ్‌బరేలి నెత్తడం ఇదే వాల్మవారి.

జనతా, లోక్‌దల్ పాలనలో నిరుద్యోగం పెరిగిందని, శాంతిభద్రతలు క్షీణించినవని అభివృద్ధి కుంటుపడిందని ఆమె అన్నారు.

జనతాపార్టీ నాయకులకు ముఖ్యంగా తగువులాటలు తప్ప ప్రజల సమస్యలే పట్టలేదని పారిజనులు, మైనారిటీ వర్గాలలో భద్రతలేదనే భయం పెరిగిందని శ్రీమతిగాంధీ పేర్కొన్నారు.

పేదరికాన్ని తొలగించి, ప్రాంతీయ అసమానతలను తొలగించే కార్యక్రమాన్ని తమ పార్టీ మాత్రమే ప్రకటించినదని ఆమె అన్నారు.

జనతాకు పూర్తి మెజారిటీ ఇచ్చిన ప్రజల ఆశలు నమ్మ అయినవని, దేశాన్ని తాము పరిపాలించడంలో విఫలమైనారని జనతా నాయకులు రుజువు చేసుకున్నారని శ్రీమతి గాంధి అన్నారు.

జనతా అధికారంలోకి వస్తే శ్రీ జగజీవన్ రామ్‌ను ప్రధానమంత్రి చేయరని ఆమె పేర్కొన్నారు.

ఆర్. ఎస్. ఎస్. ప్రాబల్యం గల జనతాపార్టీ ప్రధాని కావడానికి అనుమతించబోదని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

ముజఫర్ పూర్‌లో కొజ్జాల ప్రచారం

ముజఫర్‌పూర్, జనవరి 1 : ముజఫర్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గం నుండి కేంద్ర మాజీ మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండజ పోటీ చేస్తున్నారు. ఇక్కడ పోటీ చేస్తున్నవారు 18 మంది. వీరిలో ఒకరు కొజ్జా ఆఫ్‌మనాలో "అనార్కలి" లభిం భారత పాజో సంఘ సభ్యురాలుగా ఆమె పేర్కొన్నారు. రెండవవారు అఖిల భారత "గిల్‌గిట్" [పూపరవెల్లి] పార్టీ అధ్యక్షులు శ్రీ మథురా ప్రసాద్.

అయితే అధికార జాబితాలో వీరిద్దరు ఇండిపెండెంటులుగా నమోదయారు.

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కొజ్జాలు, ఈ నియోజకవర్గంకు చేరుకున్నారు. ఇంటింటా తిరిగి ప్రచారం చేయడంలో నిమగ్నమయామని, తాము తప్పక విజయం సాధించగలమని అనార్కలి ఒక ఇంటర్‌వ్యూలో చెప్పారు.

దేశం సోషలిజం వైపు పోవడంలేదు. మతతత్త్వం వైపు పోవడం పెట్టుబడిదారి విధానం వైపు పోవడంలేదు. నపుంసకతనం వైపు సాగుతున్నది. అసలయిన కొజ్జాలం మేము ఎందుకు పరిపాలనా బాధ్యత స్వీకరించరాదని ఈ ఇంటర్‌వ్యూలో పేర్కొన్నారు.

గెలుపు వోటుమీలను శ్రీ మథురా ప్రసాద్ వరిగణనలోకి తీసుకోవడంలేదు. మా పార్టీ మాకు వోటు వేయమని విజ్ఞప్తి చేయడంలేదు. మా కార్యక్రమాలను విధానాలను వివరిస్తాము అంతే, మా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ ఫిరాయింపుల నిషేధం బిల్లు పెడుతుంది. కుర్చీ ఎన్నికల గుర్తుగా మా పార్టీ పోటీ చేస్తున్నది. అధికారాన్ని హస్తగతం చేసుకోవడమే మా పార్టీ ధ్యేయం అని అన్నారు.

వీరి వద్దతిలో విద్యార్థులు చదవ నవసరంలేదు. ఉపాధ్యాయులు బోధించ నవసరంలేదు. ఒక విచిత్రమైన వద్దతి అది. వీరు నియంత్రణ్ని కోరుతున్నారు. విదేశాంగ విధానానికి సంబంధించి ఈ పార్టీ ఆరు నెలలు సి. ఐ. ఎ. ప్రభావంలోను, ఆరునెలలు కె. జి. బి. ప్రభావంలోను ఉంటుందని శ్రీ ప్రసాద్ ఇంటర్‌వ్యూలో చెప్పారు.

ఆఫ్ఘన్‌పై రష్యా దురాక్రమణ ప్రతిఘటనకు అమెరికా చర్యలు

వాషింగ్టన్, జనవరి 1 : ఆఫ్ఘనిస్థాన్‌లో సోవియట్ సైనిక చర్య నిమిత్తమై సోవియట్ అధినేత బ్రెజ్నేవ్ నిజం చెప్పలేదనే అమెరికా అధ్యక్షుడు జిమ్మీకార్టర్ విమర్శించారు.

ఎ. బి. సి.కి ఇచ్చిన టెలివిజన్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, బ్రెజ్నేవ్ చెప్పిన సమాధానం లవంపూర్తిగాను, పెడత్రోవ పట్టించేదిగాను వున్నదని అన్నారు.

మామూలుగా నిరసన లేఖ పంపడమే గాక, అమెరికా గట్టి చర్యలు తీసుకో గలదని కార్టర్ హెచ్చరించారు.

రష్యా ఉద్దేశాలను గురించి దాని మిత్ర దేశాలు పునరాలోచించగలవని ఆశిస్తున్నామన్నారు. ఇరాన్‌పై సైనిక చర్య తీసుకునే ఉద్దేశం అమెరికాకు లేదని ఆయన స్పష్టం చేశారు.

రష్యా వివరణ

ఆఫ్ఘనిస్థాన్‌లో తన సేనలు దీర్ఘకాలం వుండాయని రష్యా సూచనగా తెలియజేసింది. అమెరికా, చైనాలు చేసిన అంతర్జాతీయ కుట్రలకు లోనుకాకుండా ఆఫ్ఘనిస్థాన్‌ను సరాలంలో రక్షించామని రష్యా ప్రకటించింది.

ఆఫ్ఘనిస్థాన్‌లోని మార్క్సిస్టు ప్రభుత్వాన్ని పోరాటం జరుపుతున్న ముస్లిం గెరిల్లాలను అణచివేయడమే సోవియట్ దళాల ఉద్దేశమని తెలుస్తోంది.

పాకిస్థాన్, చైనాలలోని స్థిబిరాలలో అమెరికా, రుజిప్పు, చైనాల ఏజంట్ల ఆయుధాల శిక్షణగిరిపి విప్లవ ప్రతిఘాత కిరాయి దళాలను ఆఫ్ఘన్ ప్రభుత్వం మీదకు పంపుతున్నారని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' వెల్లడించింది.

ఆఫ్ఘనిస్థాన్‌లో ప్రస్తుతం 40 వేల సోవియట్ సేన వున్నట్లు అమెరికా చెబుతోంది.

రష్యా చర్యను ఇరాన్ మతనాయకుడు ఆయతుల్లా హొమైనీ లభి మొంతజారి నిశితంగా విమర్శించారు.

రష్యాదళాలు, గాంకులు సరిహద్దుదాటి అనునిత్యం అఫ్ఘనిస్థాన్‌లో ప్రవేశిస్తున్నవని ఇస్లామాబాద్‌కు సమాచారం చేరింది.

ఆఫ్ఘనిస్థాన్ పై రష్యా తన దురాక్రమణ చర్యలను వెంటనే నిలిపివేయాలని రష్యా చర్య చైనా భద్రతకు ప్రమాదాన్ని కలిగిస్తున్నదని చైనా విదేశాంగ శాఖ ఉపమంత్రి జంగ్‌పైఫెంగ్ తీవ్రంగా హెచ్చరించారు.

పెకింగ్‌లోని సోవియట్‌రాయబారి జె. ఎస్. షెర్బకోవ్‌ను పిలిపించి ఆయన తమ ప్రభుత్వ అభిప్రాయాన్ని తెలియజేశారు.

రష్యన్ అధికారులు వెంటనే దురాక్రమణ చర్యలను కట్టిపెట్టి, ఆఫ్ఘనిస్థాన్‌లో జోక్యాన్ని విరమించుకుని, ఆ దేశంనుంచి సోవియట్ దళాలను పూర్తిగా ఉపసంహరించాలని జంగ్‌పైఫెంగ్ గట్టిగా కోరారు.

ఆఫ్ఘనిస్థాన్ చైనాకు పొరుగుదేశమని, రష్యా సైనిక దురాక్రమణ చైనా భద్రతకు ప్రమాదకరమని ఆయన అన్నారు.

యుగోస్లావియా విరసన

ఆఫ్ఘనిస్థాన్‌లో రష్యా సైనిక జోక్యంపట్ల యుగోస్లావియా తీవ్రవిరసన తెలియజేసింది. రష్యా చర్య ప్రమాదకర పరిణామాలకు దారితీయగలదని హెచ్చరించింది.

ఆఫ్ఘనిస్థాన్ మంచి రష్యా తన సేనలను వెంటనే ఉపసంహరించాలని బంగ్లాదేశ్ ఒక ప్రకటనలో కోరింది.

ఆసియా దేశాలను కబళించాలన్న ఉద్దేశం రష్యాకు కలదని ఆఫ్ఘనిస్థాన్‌పై జరిపిన దురాక్రమణ చర్య విదితం చేస్తున్నదని సింగపూర్ ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొన్నది. విమానాలలో కూడా సోవియట్ సైనికులు ఆయుధసామగ్రితో దిగుతున్నారు.

WANTED
1. BANKING 2. ACCOUNTANCY
THREE MONTHS TRAINING

Bankలందు, ప్రభుత్వ వాణిజ్య శాఖలందు Accountants, Bank Clerks, Cashiers, Junior Assistants ఉద్యోగములు పొందుటకు ప్రభుత్వంవారిచే నిర్వహించు పరీక్షలకు స్త్రీ, పురుష అభ్యర్థులకు శిక్షణ ఇవ్వబడును. శిక్షదా కాలంలో ప్రతి అభ్యర్థికి రు. 150/- Scholarship ఇవ్వబడును. ఉత్తీర్ణులైన అభ్యర్థులు నెలకు రు. 450—680/- వరకు జీతమును పొందుటకు అర్హులు. ఉచిత Hostel వసతులు లభించును. విద్యార్హతలు: S. S. C. or Inter or Degree
Application form, Prospectus కొరకు రు. 3/- M.O. లేక Crossed Postal order పంపి పొందవచ్చును.
N. B. : పత్రములు మూలముగా కూడా శిక్షణ పొందవచ్చును.
Principal, Technical Examinations Training College,
P.H.Road, Koyambedu, Madras - 602102.

జనతా అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి: జగజీవన్‌రామ్ వాగ్దానం

బల్లియా, జనవరి 1 : తమపార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి ఇస్తుందని జనతాపార్టీ నాయకుడు శ్రీ జగజీవన్‌రామ్ హామీ ఇచ్చారు.

శ్రీ జగజీవన్‌రామ్ నిన్న ఇక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ దారిద్ర్యం, నిరుద్యోగ నిర్మూలనను జనతాపార్టీ అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు.

దేశం స్థితిగతులను మెరుగు పరచడానికి కాంగ్రెసు (ఐ) అధ్యక్షురాలు శ్రీమతిగాంధి ఏమీ చేయలేదని, శ్రీ జగజీ వన్ రామ్ ఆరోపించారు. అందుచేత ఎన్నికలముందు ఆమె చేస్తున్న వాగ్దానాలను ప్రజలు విశ్వసించరాదని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి శ్రీ చరణ్‌సింగ్ కులతత్వాన్ని రెచ్చగొడుతున్నారని, అది దేశానికి హానికరమైనదని శ్రీ జగజీవన్‌రామ్ చెప్పారు. ప్రధానమంత్రి కావాలన్న తన కోరికను వెంటనే కొట్టుకొనడానికి శ్రీచరణ్‌సింగ్ జనతాపార్టీకి ప్రదానం చేశారనికూడా ఆయనవిమర్శించారు.

లోక్‌దల్ అభ్యర్థులు లోక్‌సభ ఎన్నికలలో గెలుపొందినప్పటికీ వారు ఆపార్టీలోనే ఉంటారన్న నమ్మకం లేదని శ్రీ జగజీవన్‌రామ్ నిన్న ఆరాలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రసంగిస్తూ అన్నారు.

అధికారాన్ని చేజిక్కించుకోడానికి పార్టీ ఫిరాయింపుదారులు, నియంతృత్వ శక్తులు గట్టి ప్రయత్నం చేస్తున్నాయనీ, ఎన్నికలలో వారు గెలుపొందితే ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని కూడా శ్రీ జగజీవన్‌రామ్ చెప్పారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి, దారిద్ర్యాన్ని తొలగించగల పార్టీ జనతా ఒక్కటేనని ఆయన ఉద్ఘాటించారు.

భారత్-రష్యాల మధ్య సత్సంబంధాల రక్షణ: శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 1 : భారత్, రష్యాల మధ్య ప్రస్తుతం ఉన్న సత్సంబంధాలు కొనసాగేందుకు ప్రజాస్వామ్య శక్తులు కృషిచేయవలసి ఉంటుందని భారత్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీపండ్ర రాజేశ్వరరావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆఫ్ఘనిస్థాన్‌లో రష్యా సైన్యాల వ్యవహారాన్ని సాకుగా పెట్టుకొని, ఎన్నో క్లిష్ట సమయాల్లో సహాయకారిగా ఉండిన రష్యాతో మన సంబంధాలు దెబ్బతినేవిధంగా, కొందరు సామ్రాజ్యవాదుల ప్రమేయంతో భారత్—రష్యా ఒప్పందం రద్దుకావాలని వచ్చే వాదనల వల్ల మన దేశానికి హానికలుగుతుందని ఆయన హెచ్చరించారు.

1971 లో బంగ్లా విమోచన పోరాట కాలంలో అమెరికన్ సైనిక ప్రమేయాన్ని తట్టుకొనడంలో రష్యా కనుక అన్ని విధాల అండగా రాకపోయి ఉన్న పక్షంలో ఏం జరిగి ఉండేదో గుర్తు తెచ్చుకోవాలని ఆయనకోరారు.

అమెరికా పాకిస్థాన్‌కు ఆధునిక ఆయుధాలు సరఫరా చేయడం, భారత్‌కు ఈశాన్య ప్రాంతంలో విచ్ఛిన్నకర శక్తులను బాహాటంగా ప్రోత్సహించడం, ఇదంతా చైనా నాయకులతో కుమ్మక్కు అయి, భారత్‌ను బ్లాక్‌మెయిల్ చేయడం కోసమేనని ఆయన పేర్కొన్నారు.

అమెరికా సామ్రాజ్యవాదులు ఇరాన్‌లో సైనిక జోక్యానికి సన్నద్ధం అవుతూండటమేగాక, తన సరిహద్దుల్లోనే కర్ణనలు చెలరేగేట్లు చేస్తూండటంతో, రష్యా పూర కుండగలదని ఎవరూ అనుకోరని ఆయన వివరించారు.

412 మంది పాతవారే

న్యూఢిల్లీ, జనవరి 1 : రద్దు అయిన లోక్‌సభలోని 534 మంది సభ్యులలోను 412 మంది తిరిగి ఎన్నికలలో పోటీ చేస్తున్నారు. జనవరిలో 528 లోక్‌సభ నియోజక వర్గాలలో పోటీ సాగుతున్నది.

ఉత్తర ప్రదేశ్‌లో రద్దు అయిన లోక్‌సభలోని 85 మంది సభ్యులలో 70 మంది తిరిగి పోటీ చేస్తున్నారు. తరువాత చెన్నపట్నం తగింది బిహార్. ఇక్కడ 45 మంది తిరిగి పోటీ చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో రద్దు అయిన సభలోని 42 మంది సభ్యులలో 36 మంది, మహారాష్ట్రలో 48 మందిలో 36 మంది పోటీ చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లో 42 మంది పోటీలో ఉన్నారు. ఢిల్లీలో ఏడుగురు, హిమాచల్ ప్రదేశ్‌లో నలుగురు, మణిపూర్‌లో ఇద్దరు, నాగాలాండులో ఒకరు రద్దయిన లోక్‌సభ సభ్యులు తిరిగి రంగంలో కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. సిక్కిం—త్రిపురా పుదుచ్చేరి, దాద్రానగర్ హవేలీలోనుంచి రద్దు అయిన లోక్‌సభ సభ్యులెవరూ పోటీలోని నిలబడలేదు.

రద్దు అయిన లోక్‌సభలో సభ్యులుగా ఉండిపోటీ చేస్తున్న ప్రముఖులు ప్రసాదరావు నియోజకవర్గంలో శ్రీ జగజీవన్‌రామ్. ఈయన జనతా అభ్యర్థి. "దాగ్‌పట్"నుండి లోక్‌దల్ అభ్యర్థిగా శ్రీ చరణ్‌సింగ్. వీరు ఉభయులు ప్రధాని పదవిని ఆకాంక్షించేవారే.

అయితే ప్రధాని పదవికి పేర్కొనబడుతున్న మర్రాకరు శ్రీమతి ఇందిరాగాంధి. ఆమె చిక్కమగళూరు నియోజకవర్గంనుండి ఉప ఎన్నికలో లోక్‌సభకు ఎన్నికయిన పక్షంలో సంఘం నివేదికవల్ల ఆమె ఆ స్థానాన్ని కోల్పోయి, ఈ పర్యాయం శ్రీమతి గాంధి ఆంధ్ర ప్రదేశ్‌లోని మెదక్‌నుండి, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేల్లినుండి పోటీ చేస్తున్నారు.

శీలసంపదగలవారిని ఎన్నుకొనండి : స్వామి కృష్ణానంద్ హితవు

అల్మాబాద్, జనవరి 1 : శీలసంపదగల వారిని అర్హులయినవారిని లోక్‌సభకు ఎన్నుకోవలసినదిగా అఖిల భారత హిందూ సంఘం అధ్యక్షులు స్వామి కృష్ణ నంద్ వ్యక్తపరిచారు.

తన శీలాన్ని తాను రక్షించుకోలేని నాయకుడు ఇతరుల శీలసంపదను కాపాడలేడని అన్నారు.

కులతత్వం వెర్రితలలు వేస్తున్నదన్నారు.

అంధ్రప్రదేశ్ సోషల్ వెల్ ఫేర్ ఫండ్

ప్రకటన

Advt. No. APSWF/01/80.

1980—81 సం. రానికి గ్రాంట్—ఇన్—ఎయిడ్ Grant-in-aid కొరకు సాంఘిక సంక్షేమ కార్యకలాపాలు నిర్వహిస్తున్న రిజిస్టరైనవున్న స్వచ్ఛంద సంస్థలు ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్‌ఫేర్ ఫండ్ చే దరఖాస్తులు కోరబడుతున్నవి.

I. గ్రాంటుల స్వభావాలు
అ) యూనివర్సల్
బి) రికరింగ్
సి) వాన్—రికరింగ్

II. అర్హతకు తావలసిన సేవలు:
ఎ) పిల్లలకు సంక్షేమ సంబంధ సేవలు
బి) స్త్రీలకు సంక్షేమ సంబంధ సేవలు
సి) శారీరకంగా వికలాంగులైవున్న వారికి సంక్షేమ సంబంధ సేవలు
డి) వైద్య సంస్థలు
ఇ) వృద్ధులు, బలహీనులు, నిరాదరణస్థితిలోవున్న వారికి సంక్షేమ సంబంధ సేవలు
ఎఫ్) యువకులకు సంక్షేమ సంబంధ సేవలు
జి) లేప్రసి టి.బి. రోగస్థులు వగైరాల వారికి పునరావాస ఏర్పాట్లు

దరఖాస్తు పారములు మరియు బై—లాస్ కొరకు 75 పైసల పోస్టు అతికించి వున్న స్వంత చిరునామా కవరును జత పర్చి అభ్యర్థన పంపుటకు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్‌ఫేర్ ఫండ్ నుండి పొందవచ్చును. భర్తీ చేసిన దరఖాస్తులకు బై—లాస్‌లో విధించివున్న అవసరమైన డాక్యుమెంట్లను జతపరిచి నాటికి సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్‌ఫేర్ ఫండు, డైరక్టర్ ఆఫ్ సోషల్ వెల్‌ఫేర్ కార్యాలయము, హిమాయతీనగర్, హైదరాబాదు—500029 కు 1980 మార్చి 1 వాడు లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను. అసంపూర్తిగానున్న దరఖాస్తులు తిరస్కరించబడును. గ్రాంట్—ఇన్—ఎయిడ్ పొందుతున్న వైద్య సంస్థలు మరియు మహిళా మండళులు తమ దరఖాస్తులు క్రమముగా ఆ యా జిల్లా మెడికల్ ఆరోగ్య అధికారి మరియు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ అధికారుల ద్వారా పంపవలెను.

(సం) సెక్రటరీ.

"చపలచిత్తం" గల రామ్ దేశ సమస్యలు పరిష్కరించలేరు
—చరణ్‌సింగ్ వ్యాఖ్య

భివాని, జనవరి 1 : శ్రీ జగజీవన్‌రామ్ ఆకాశవాణి అనీ, ఆయన ఏ క్షణంలోనైనా కాంగ్రెసు (ఐ)లో చేరవచ్చునని ప్రధాన మంత్రి శ్రీ చరణ్‌సింగ్ అన్నారు.

అంతేకాక శ్రీ జగజీవన్‌రామ్ "చపలచిత్తం కలవారు"నీ, దేశం ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన పరిష్కరించజాలరనీ కూడా శ్రీ సింగ్ ఇక్కడకు 28 కిలోమీటర్ల దూరంలో చర్కీదాద్రీవద్ద విన్న ఒక ఎన్నికల ప్రచారసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధి తనపైన, తన కుమారుడు శ్రీ సంజయగాంధిపైన గల కేసులను ఉపసంహరించాలని కోరి, ప్రధానమంత్రిగా, తమిస్తుంది ప్రయోజనం పొందాలని భావించారనీ, కాని అందుకు తాము అంగీకరించలేదని శ్రీ చరణ్‌సింగ్ చెప్పారు.

శ్రీమతి గాంధిని సంపదలో పుట్టిపెరిగిన "మహారాణి"గా అభివర్ణిస్తూ, ఏనాడు దారిద్ర్యాన్ని చవిచూడని ఆమె దారిద్ర్యాన్ని ఎలా నిర్మూలిస్తారని ఆయన ప్రశ్నించారు.

లోక్‌దల్ కులతత్వాన్ని వినియోగించుకుంటున్నదన్న ఆరోపణను శ్రీ చరణ్‌సింగ్ ఖండిస్తూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న జనతాపార్టీ కులతత్వాన్నిఅనుసరిస్తున్నదన్నారు.

తమపార్టీ తిరిగి అధికారంలోకి వస్తేఅభివృద్ధి పరిశ్రమలను అభివృద్ధి పరచడం జరుగుతుందనీ, పెద్ద పరిశ్రమలు ఉత్పత్తిచేసే వాడకం వస్తువులు ఎగుమతి చేయబడుతాయనీ శ్రీ చరణ్‌సింగ్ చెప్పారు.

కాల్పులలో మణిపూర్ కమ్యూనిస్టునాయకునిమృతి

ఇంఫాల్, జనవరి 1 మణిపూర్‌కు చెందిన ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శాసనసభ ఎన్నికలలో పోటీ చేస్తున్న వ్యక్తి శ్రీ కొకోన్‌బిరాను గుర్తు తెలియని వ్యక్తులు యిద్దరు నేటి ఉదయం 6—30 గంలకు ఆయన యింటివద్ద కాల్చి చంపారు.

శ్రీ బిరా వయస్సు 50 సంవత్సరాలు.

సాయుధులయిన యిద్దరు యువకులు నేటి ఉదయం ఆయన యింటికి వెళ్ళి ఆయనను బయటకు ఎరిచారు. ఆయనపై రెండు పొర్లు కాల్పులు జరిపారు. శవపరీక్ష నిమిత్తం బిరా శవాన్ని వైద్యకళాశాల ఆసుపత్రికి తీసుకువెళ్ళారు.

ఆయన మణిపూర్ "యునిటి" మాజీ ప్రధాన కార్యదర్శి. రెండు పర్యాయాలు శాసనసభ్యుడుగా ఉన్నారు. 1974 లో వోడిపోయారు.

ఈ సంఘటన తరువాత ఇంఫాల్ గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నది.

డిసెంబరు 12వ సభాపతి శ్రీ ఆర్. కె. రణబీర్‌సింగ్‌పై హత్యాప్రయత్నం జరిగింది కూడా విదితమే.

ఇక్కడ ఎన్నికల ప్రచారం బాగానే సాగుతోంది.

తమిళనాడులో ఉధృత ప్రచారం

మద్రాసు, జనవరి 1: తమిళనాడులో జనవరి 3న జరుగనున్న లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రచారం ఉధృత రూపం ధరించింది.

ఇంతవరకు మందకొడిగా ఉన్న ప్రచారం భస్సుదు ఉధృతమయింది. మద్రాసు నగరంలో వివిధ పార్టీల పరాకాలు, బానర్లు, ముమ్మరంగా కనిపిస్తున్నాయి.

అయితే మామూలుగా కానవచ్చే ఎన్నికల హడావుడులు శశిపారి అరుదుగా కనిపిస్తున్నాయి. ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయడం ఎక్కువ మేరని పార్టీలు భావిస్తున్నట్లు కనిపిస్తున్నది.

వివిధ పార్టీల కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం ఉధృతం చేశారు. అభ్యర్థులు టాపు లేని వాహనాలలో మద్దతుదార్ల వెంట తిరుగుతూ వోటర్లను వ్యక్తిగతంగా విజ్ఞప్తులు చేస్తున్నారు. తెల్లవారుజామున ప్రారంభించి, అర్ధరాత్రి వరకు మైక్‌ల ద్వారా ప్రచారం ఉధృతంగా సాగుతోంది.

ఎ.ఐ.ఎ.డి.ఎం.కె., డి. ఎం. కె. ల నాయకర్వాన్నగల ఫ్రంట్‌ల తరపున ప్రచారం చేసే వారు తీవ్రంగా ఎదుటివారి విమర్శలకు తలపడుతున్నట్లు, ఎప్పటికంటి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

రాజకీయ పార్టీల అగ్ర నాయకులు జిల్లాలలో చివరిదశ సర్వత్రతలో ఉన్నారు. ఒకటవ తేదీకి వారు నగరానికి చేరుకుని ఇక్కడ ప్రచారం సాగిస్తారు.

కాంగ్రెస్ (ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి యిటీవల కాలంలో 38 గంటలు సేపు 800 కిలో మీటర్ల దూరం, 22 నియోజక వర్గాలలో చేసిన సర్వతోముఖ ప్రచారం ముమ్మర మయేట్టు చేసింది. శ్రీమతి గాంధి పర్యటన పార్టీ అభ్యర్థులకు బాగా అనుకూలించినట్లు ఇందిరా కాంగ్రెసు వారు చెబుతున్నారు.

ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. నాయకుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ నుంచి ఆదరం అభిస్తున్నట్లు ఆ పార్టీ కార్యకర్తలు చెబుతున్నారు. శ్రీ ఎం. జి. రామచంద్రన్, డి. ఎం. కె. నాయకుడు కరుణాకరన్ నీలయినన్ని ఎక్కువ ప్రాంతాల్లో పర్యటించడానికి ప్రయత్నిస్తున్నారు.

అగ్రనాయకులు మిదపోయిస్తే మిగతా వారి సభలకు జనం పలచగా ఉంటున్నారు. గ్రామ ప్రజలు ఎటువైపు మొగ్గేదీ తేల్చకుండా, ఎన్నికలగురించి అంతగా మాట్లాడకుండా ఉంటున్నారు.

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో తమ రోజులు ఎలా గడుపుకోవాలన్న సమస్యలో వోటర్లు అధికంగా సమస్యలో ఉన్నారని, జిల్లాలనుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

—:o:—

హర్యానాలో నిరుద్యోగ భృతి

అంబాలా, జనవరి 1 : విద్యావంతులయిన నిరుద్యోగులకు నెలకు రు 75 ల నిరుద్యోగ భృతిని హర్యానాలోని జనతా ప్రభుత్వం ప్రవేశపెడుతున్నది. ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ భజనలాల్ ఈ విషయాన్ని చెప్పారు.

యు. పి. లో నలుగురు లోక్‌దళ్ ఎం.ఎల్.ఎ.లు జనతాలో చేరిక

లక్నో (యు. పి.), జనవరి 1: ఉత్తర ప్రదేశ్ విధాన సభ సభ్యులు నలుగురు శ్రీయుతులు అబ్దుల్ షాఫీజ, సుక్‌పాల్‌పాండే, శ్రీ రామ్ ద్వివేది, చోటేలాల్ నిర్మయ్ లోక్‌దల్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేసి, జనతా పార్టీలో చేరారని జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ మొన్న ఇక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

రాష్ట్రమంత్రి వర్గం నుంచి రాజీనామా చేసిన శ్రీ జమునా ప్రసాద్ జోవ్ కూడా జనతా పార్టీలో చేరారని శ్రీ చంద్రశేఖర్ వెల్లడించారు.

"నాకూ, నా కొనుగోలుదార్లకు మధ్య ఉన్న విడరాని బంధం వలె, నా బంధం ఫెవికాల్ తో"

నేడు అత్యధిక వాడకంగల సింథెటిక్ రెసిన్ ఎడ్హెసివ్ ఫెవికాల్ వడ్రంగుల ప్రథమ ఎన్నిక. ఫర్నిచర్ తయారుచేయడంలోనూ, డెకొరేటివ్ షీట్స్‌ను అతికించడంలోనూ, వాల్ పేపరు, ఫ్లోర్ టైల్స్‌ను అమర్చడంలోనూ, ఇంకా అనేక రకాలైన అతికింపు పనులలో అద్వితీయంగా ఉపయోగిస్తుంది-ఫెవికాల్. ఫెవికాల్ ప్రత్యేక అవసరాలకు తగినట్లుగా అనేక రకములైన గ్రేడులలో దొరుకుతుంది.

ప్రసిద్ధి చెందిన వడ్రంగి ఎస్. ముత్తుస్వామి

అతికించడంలో, బోడించడంలో ఉత్తమమైనది

ఫెవికాల్®
నిపుణులు వాడే ఎడ్హెసివ్

®ఫెవికాల్ బ్రాండు పిడిలైట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, పో. బా. నం. 11081, బొంబాయి 400 020 వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్ గలది.

నెల్లూరులో లారీక్రిందపడి యువకుని దుర్మరణం

నెల్లూరు జనవరి 1 : సైకిల్ మీద వెళుతున్న సురేందర్ [16] అనే యువకుని మీదుగా సోమవారం ఉదయం ఒక లారీ వెళ్లింది. యువకుడు అక్కడికక్కడే మరణించాడు. ఇతడు మోటార్ కార్మికుడు.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. [స్వ.వి.]

దేశ సమైక్యత రక్షణ ఇం.కాం.కు మాత్రమేసాధ్యం
— బెంగుళూరులో బహుగుణ అభిభాషణ

బెంగుళూరు, జనవరి 1 : లోక్‌సభ ఎన్నికలలో ఏ పార్టీనయినా అధికారంలోకి రావటానికి ఎన్నుకొనటంలో, భారత ప్రస్తుతం వున్న సమైక్యత సంఘటితత్వం సర్వం మోతాదారానికి ఉపద్రవ ఏర్పడివున్న పరిస్థితిని వోటరులు దృష్టిలో ఉంచుకోవాలని ఇం. కాం. ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ఎస్. బహుగుణ, ఇక్కడ పేర్కొన్నారు. ఈశాన్య ప్రాంతాలలో అల్లకల్లోలంగా వున్న పరిస్థితిని గురించి శ్రీ బహుగుణ ఆందోళనను వ్యక్తపరిచారు. కేంద్రంలో ప్రభుత్వం, యీ పరిస్థితులు గూర్చి వ్యవహరించటంలో, ఫిరంగి అయిందని అన్నారు. ఇం. కాంగ్రెస్ ఒక్కటే భారత సమైక్యతను పరిరక్షించగలదనీ, సుస్థిర ప్రభుత్వం నెలకొల్పగలదనీ దేశంలోని అల్లకల్లోల పరిస్థితిని, పరిదిద్దుటకు కృషి చేయగలదనీ ఆయన ఉద్ఘాటించారు.

జనతా పార్టీ అధికారంలోకి వచ్చి పతనం అయిన తీరును బట్టి, కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం అనేది 'అసాధ్యం' అని విషయం బుజువు అయిందని ఆయన పేర్కొన్నారు.

హర్యానాలో నిరుద్యోగ భృతి

అంబాలా, జనవరి 1 : విద్యావంతులయిన నిరుద్యోగులకు నెలకు రు 75 ల నిరుద్యోగ భృతిని హర్యానాలోని జనతా ప్రభుత్వం ప్రవేశపెడుతున్నది. ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ భజనలాల్ ఈ విషయాన్ని చెప్పారు.

గంటల పంచాంగం

శ్రీ సిద్ధార్థనామ సం పౌష.శు. పూర్ణిమ : 1980వ సం. జనవరి 2: బుధవారం బుధ: పూ వ. 2.32, ఆర్ద్ర: సా. 7.08, వర్జ్యం : లేదు.

1980వ సం. జనవరి 3 గురువారం గురు : బ.పాడ్యమి : వ 3.7, పునర్వసు : రా. 8.21, వర్జ్యం: ఉ 7.45 మొదలు 9.26 వరకు, తె. 4.56 మొదలు,

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
1938 - 1972

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియమునాన మనంబునకుం దా
నొరులకు నవి పేయకునికి
పరాయణము పరమధర్మపథములకెల్లన్
(మహాభారతము)

శ్రీ సిద్ధార్థనామ సం. పౌష. శు పూర్ణిమ
బుధ వారం

ఎన్నికలకు సమాయత్తం

ఇప్పుడు ప్రపంచంలో ఎక్కువ భాగంలో దేలామణిలో ఉన్న క్రీస్తుశకంయొక్క దశాబ్దం ఒకటి ముగిసింది కొత్త దశాబ్దం మొదలవుతూ ఉండగానే భారతదేశం ప్రజలు కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకొనడానికి ఉద్యుక్తులవుతున్నారు. ఈ దేశంలో ఇటీవలి కాలంలో నెలకొన్న సంపదాయాలలో పాశ్చాత్య దేశాల నుంచి సంక్రమించిన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ఒకటి ఎవ్వరూ పేర్వజ్ఞులు కాలేరని అంగీకరిస్తే మొత్తమీద అందరికీ ఏది మంచిదో చర్చ, ఎన్నికల ద్వారా తేల్చుకోవాలని పార్లమెంటు పద్ధతి ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం కలవారు అంటారు. చర్చ, ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలని వేరే వివరించనవసరం లేదు. ఇటువంటి సంప్రదాయాలు ఉన్న దేశాలే నేడు ప్రపంచంలో అన్ని విధములుగానూ అగ్రస్థానం వహిస్తున్నాయి వ్యక్తిస్వాతంత్ర్యాలని అనుమతించని ప్రభుత్వాలని నిర్వహించేవారు సయితం సంపదకి సంబంధించినంతవరకు ఈ దేశాలనే ఆదర్శ ప్రాయంగా పరిగణిస్తున్నాయి. చర్చలో స్వేచ్ఛ పనికి రాదనే వారికి భావాలు కొన్ని అంటే భయం అని గ్రహించవచ్చు ఎన్నికలద్వారా కాకుండా కుట్రతో, హింసతో కూడిన విధానాల ద్వారా అధికార లోకి వద్దామని అనుకునే వారికి తమమీద తమకే ఎంతో విశ్వాసం ఉందో తెలుస్తుంది భారతదేశానికి రాజ్యాంగాన్ని తయారు చేసిన ఒకరు పాశ్చాత్య సాంఘిక, రాజకీయ సంప్రదాయాలలో ఉత్తమమయిన వాటిమీద నమ్మకం కలవారే. ఇన్ని సమస్యలని ఎదుర్కొంటున్నప్పటికి స్వాతంత్ర్యం తరువాత ఒకటిన్నర దశాబ్దాలు పయిగా భారతదేశానికి నాయకత్వం వహించిన పండిత జవహర్‌లాల్ నెహ్రూ నియంతృత్వాన్ని స్థాపించడానికి ప్రయత్నించలేదు. అయితే, భారత దేశంలో చాలా కాలంగా పాతుకుపోయి ఉన్న కొన్ని సంప్రదాయాలు, ప్రభుత్వానికి ఆర్థిక రంగంలో చేకూరిన బలం ఇక్కడి ప్రజాస్వామ్య వ్యవస్థని బలహీన పరచగలిగాయి. అందుచేతనే, శ్రీమతి ఇందిరా గాంధీ తమ ఎన్నికకేసు పోగానే ఏదో మిష పెట్టి నియంతృత్వపు ధోరణిని ప్రదర్శించగలిగారు కూడా భారత జాతీయోద్యమానికి ప్రతినిధిగా లెక్కింపబడుతూ వచ్చిన కాంగ్రెసు పార్టీ అంతకి ముందే కొన్ని పెద్ద దెబ్బలు తిని చివరికి ఆమె చేత చీల్చబడినది. ఆమెకు లొంగటానికి ఇష్టపడని వారు కొందరు కలసి జనతా పార్టీని ఏర్పరచుకున్నారు. గత దశాబ్దంలో వచ్చిన పెద్ద పరిణామం ఇదే అనవచ్చు. అదే దశాబ్దంలో జనతా నాయకులలో ఒకరుగా ఉంటూ వచ్చిన శ్రీ చరణ్ సింగ్ తమ ప్రయోజనాల కోసం జనతాని చీల్చారు. శ్రీ మొరార్జీ దేశాయి ప్రభుత్వం పడిపోయి శ్రీ చరణ్‌సింగ్ ప్రధానమంత్రి అయ్యారు. ఈ సందర్భంలో రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి నడవడి ఎన్నో రకాల విమర్శలకి గురి అయింది. శ్రీ సింగ్ పార్లమెంటు సభలో రెండంకెలనిమించని బలం కలది. కాని, పరిస్థితుల ప్రభావం వలన ప్రధానమంత్రి కాగలిగారు. కొన్ని రోజుల పాటు ఆయన శ్రీమతి గాంధీతో ఒక రకం ఒప్పందం చేసుకోగలిగారు. కాని అది ఎంతో కాలం నిలువలేదు. ఆయన కేవలం ఆపద్ధర్మ ప్రధాన మంత్రిగా కొనసాగుతూవచ్చారు. ఇప్పుడు రంగంలో పెద్దఎత్తున పోటీ చెయ్యగలిగిన రాజకీయ పక్షాలు రెండే ఉన్నాయి. ఒకటి జనతాపార్టీ, రెండవది కాంగ్రెసు (ఇందిర పార్టీ శ్రీ జగజీవనరామ్ నాయకత్వం ఎంత ముఖ్యమయినా జనతాపార్టీ, పాశ్చాత్య సంప్రదాయాల దృష్టితో చూసినట్లయితే నిజంగానే ఒక రాజకీయ పక్షం. శ్రీమతి గాంధీ పార్టీ ఉనికికి ఆమె నాయకత్వం తప్ప వేరే ఆధారం లేదు. ఇన్ని భాషలు, కులాలు, ఇతర సాంస్కృతిక సంప్రదాయాలు కల భారత దేశంలో ఈసారి ఓట్లు ఏవో సిద్ధాంతాలని బట్టి పడుతాయని అనుకొనటం సమంజసం కాదని అనిపిస్తుంది. ఓటరుల అభిమానాలు, ఆగ్రహాలు ఎన్నో రకాలవి ఉంటాయి వీటిలో కులానికి సంబంధించినవి ఇప్పుడు బాగా పనిచేస్తున్నాయని ఎందరో అంటున్నారు. ఈ వ్యాఖ్యానంలో చాలా నిజం ఉందని అనిపిస్తుంది.

మా ఊరి సమస్య

ఈ క్రింది మా పూరి సమస్య పంపిన వారికి ఒక నెలరోజు పాటు ఆంధ్ర పత్రిక పంపుతాము పొరపాట్లని బట్టి విజయవాడ—హైదరాబాద్ డిపోలలో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్య పోమ్ కార్డుపైన మాత్రమే వ్రాసి పంపవలెను

ఎగువపాలెం

మా గ్రామంలో గవర్నమెంటు బావి ఉంది కాని తాగేందుకు నీరు దొరకదు.

తె. భాస్కరరెడ్డి, ఎగువపాలెం, వెలుగుపల్లెల పోస్టు, వయా రొంపచర్ల, వాయల్పాడు తాలూకా [చిత్తూరు]

క్రొంపలి

ఇక్కడ ప్రభుత్వానికి సొంత బడికి భవనం లేదు.

వి. ఆనందయ్య, కొంపల్లి, వయా నారాయణపురం, [నల్గొండ]

జగన్నాథపురం

1500 జనాభాకల మా గ్రామంలో పశువుల ఆసుపత్రి లేదు.

చెన్న తాతారావు, జగన్నాథపురం, తా. . గూ. . తాలూకా [ప. గో.]

రాజంపేట ఓటర్ల అనాసక్తి

"ఆరోజు ఎలా తోస్తే అలా ఓటు వేస్తాం"

లోక్‌సభ ఎన్నికలు దగ్గరవుతున్న కొద్ది రాజంపేట వోటర్లలో చెప్పుకో దగ్గ ఉత్సాహం కనబడుటలేదు. వోటర్లను 'మీ వోటు ఎవరికివేస్తారు'అని విచారిస్తేమాత్రం ఆ రోజు 'ఎవరికి బుద్ధిపుడితే వారికే. ఎవరు గెలిస్తే మాత్రం మాకేమి, మా పని మాకు తప్పదు గదా' అంటూ ఎవరి దారిన వారు పోతున్నారు. పైగా ఈ తాలూకాలో ఆలస్యంగా వర్షాలు పడిన కారణంగా రైతులు వరినాట్లు, నాటుకొనుటలో పూర్తిగా నిమగ్నులై ఉండుటయే ఈ ఎన్నికలలో మరొక నిరుత్సాహకరంగా కనిపిస్తున్నది.

ఇకపోతే, రాజంపేట లోక్‌సభ నియోజక వర్గంలో మొత్తం 7,10,739 వోటర్లున్నారు. వారిలో 3,48,666 పురుషులు 3,52,473 స్త్రీలు ఉన్నారు.

ఈ నియోజక వర్గంలో 32 శాతం రైతులు. 43 శాతం వ్యవసాయ కార్మికులు. వర్తకులు అయిదుశాతం. 20 శాతం ఉద్యోగులు, ఇతరులు నివసిస్తున్నారు. 35 శాతం రెడ్లు, 12 శాతం కమ్మవారు, 12 శాతం బలిజ కులస్తులు, ఉన్నారు. ఇక్కడ 73 శాతం హిందువులు, అయిదుశాతం క్రైస్తవులు 17 శాతం ముస్లింలు ఉన్నారు.

రాజంపేట లోక్‌సభ నియోజక వర్గమునకు ఏడు శాసనసభ నియోజక వర్గాలు ఉన్నాయి. అవి : [1] రాజంపేట, [2]కడప [3] లక్కిరెడ్డిపల్లి, [4] తంబళ్ల పల్లి [5] వాయల్పాడు, [6] రాయచోటి, [7] మదనపల్లి స్థానాలు వుండగా గత శాసన సభ ఎన్నికలలో రాజంపేట కాంగ్రెస్ [ఆర్స్] కోడూరు, రాయచోటి [జనతా]లు గెలవగా మిగిలిన నాలుగు స్థానాలలో ఇందిరా కాంగ్రెస్ విజయం సంపాదించింది. దాని పై ముగ్గురు ప్రతిపక్ష సభ్యులు ప్రస్తుతం ఇందిరా కాంగ్రెసులో చేరారు.

ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలకు రాజంపేట నియోజకవర్గం నుండి మాజి పార్లమెంటు సభ్యులు శ్రీ పి. పార్థసారథి ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయగా వీరి ప్రత్యర్థిగా మాజీశాసనసభ్యునిగా ఉంటున్న శ్రీ బండారు రత్నసభాపతి పోటీ చేస్తున్నారు. వీరు ఉభయులు కాక క్రియాతులు కె.గోపాలయ్య, శేషగిరిరావు, సి. ఎల్. నారాయణ టి. పోతన్న, కె. రామచంద్రారెడ్డి, ఎం. వి. రమణ, ఎస్. సుబ్బన్నగార్లు ఇండిపెండెంటు అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు.

ముఖ్యంగా ఈ నియోజక వర్గంలో శ్రీ పి. పార్థసారథి ఇందిరా కాంగ్రెసు, శ్రీ బి. రత్నసభాపతి కాంగ్రెసు [ఆ]ల మధ్యనే తీవ్రంగా ముఖాముఖిపోటీ జరుగుతున్నది. కారణం వీరికి గతంలో చెప్పుకోదగ్గ రాజకీయ అనుభవమే అని చెప్పవచ్చు. కాని ఇండిపెండెంటు అభ్యర్థుల వల్ల వోట్లు కాంగ్రెస్‌కు సహాయకారి కాగలదని భావించవచ్చు.

శ్రీ పార్థసారథి 4 మార్లు లోక్‌సభ సభ్యుడిగా అవజయమన్నదెరుగక వరుసగా గెలుచుట వీరి ప్రతిభకు కారణ మనవచ్చు. వీరు స్వాతంత్ర్యతయోధుల పోరాటంలోపాల్గొని పలుమారులు జైలుశిక్ష అనుభవించారు. నాటి నుండి రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. మరియు వీరు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యులుగాను, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీసభ్యుడుగాను, లోక్‌సభ డిప్యూటీ చీఫ్‌విప్‌గాను పార్లమెంటరీ వ్యవహారాల డిప్యూటీ మంత్రిగాను ఉంటూ అధిక రాజకీయానుభవం సంపాదించి యున్నారు. 1977 లో లోక్‌సభకు ఎన్నికైన న్యర్లీయ కొత్త రఘురామయ్యతో కలిసి జనతాలోకి మారి మళ్లీ ఇటీవల ఇందిరా కాంగ్రెస్‌లో చేరి పార్టీ టికెట్టు సంపాదించినారు.

ప్రస్తుత ఎన్నికలలో వీరికి రాజంపేట కోడూరు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, తంబళ్లపల్లి, వాయల్పాడు, మదనపల్లె నియోజక వర్గాల శాసన సభ్యులు వీరి విజయం పట్ల తమ పూర్తి మద్దతు వొసంగుచున్నారు. అభ్యర్థి నియోజక వర్గంలోని పలుగ్రామాలలో తన పర్యటనను కొనసాగిస్తున్నారు.

వీరికి ప్రత్యర్థిగా ఉంటున్న శ్రీ బి. రత్నసభాపతి 4 మార్లు రాజంపేట శాసన సభ నియోజక వర్గంనకు శాసన సభ్యుడిగా ఎన్నికై ప్రజలలో మంచి పేరును సంపాదించి యున్నారు. వీరి స్వగ్రామం యల్లంపేట. వీరు వట్టభద్రులు. వీరి రాజకీయానుభవమే వీరికి శ్రీరామరక్షగా అండగాఉంటూ ఉలాటపడే ఇందిరా కాంగ్రెస్‌పార్టీకా, మరి హరిజనుల వైపు పోకుండ జాగ్రత్త పడలంటే ఏ పార్టీకివోట్లు వేయకుండ ఉండలి ?

పాలకత్వం, కులత్వం, కేవలం రాజకీయ పార్టీలో ఉన్నవారిలో పాత్రమైవున్నాయని భావించడం భావ్యం కాదు. దేవుని పవిత్ర ప్రతివాళ్లలో మతాచారానికి కట్టుబడి నడిచే ప్రతివాళ్లలో మతతత్వం కులతత్వం,వుటాలుకాబట్టి జనసమూహంలో, ఆర్. ఎస్. ఎస్. లో ఉండిన వ్యక్తులు పాత్రలమే పాలకత్వ, కులతత్వవాదులని దూషించడం న్యాయం కాజాలదు. ముఖ్యంగా ప్రజలు తమ ఆకలి అవసరాన్ని తీర్చి దిద్దుకుంటే చాలు. ముఖ్యంగా ప్రజలు తమ అనగా ప్రజలకు ఉద్యోగాలు, ఇతర ఆర్థిక సౌకర్యాలు ఉంటే చాలు. అలా చూసుకుంటే మన దేశానికి ప్రజాస్వామ్యం వ్యవస్థగల రాజ్యాంగం అవసరం ఎవరో ఒకరు చక్రవర్తిగా, రాణిగా, దేశాన్ని పాలిస్తే సరిపోతుంది. ఇలా ప్రజల కొరకు వెళ్లిన ప్రతినిధులన్న దేశ ప్రభువులుగా పరిగణించే తెగ పరిపాలన విధానం ఎందుకుండలి ?

— కె. వాగప్ప

హరిజనుల అయిష్టతకు అర్థముందా?

బాబూ జగజీవన్‌రాంను ప్రధానిని చెయ్యాలని జనతా పార్టీ ముందు కొచ్చింది. ఒక రాజకీయ పార్టీ హరిజనుడికి ప్రధాని పట్టం కట్టాలనే సంకల్పించడం దేశ రాజకీయ చరిత్రలో ఇది తొలి అధ్యాయం. అయితేలేదుకు దేశ హరిజనులందరూ ఒక్కుమ్మడిగా నిలబడి బాబూజీ ప్రధాని కావడానికి తోడ్పడే విధిని విస్మరించి కొందరు హరిజన విద్యాంసులు స్వార్థపరులైన హరిజన రాజకీయ వాయకుల ప్రలోభానికి లోబడి బాబూజీ పై లేనిపోని దురభిప్రాయాలు వ్యక్తం చెస్తున్నారు. తాము ఒక్కరికే తెలిసి తెలుపుతున్నారని భ్రమపడుతున్నారు.అయినా బాబూజీపై నీళ్లు నిమురుతున్న విమర్శలు ఎంత వరకు సమంజసమైనవి. అసలు వేధాని హరిజనార్థానికి మినిలి ఉన్న వ్యక్తి.

బాబూ జగజీవన్‌రాం ఇన్నాళ్లు హరిజనులకి చేసింది ఏమియు లేదని ఇక ముందు ప్రధాని మంత్రి అయితేకూడా ప్రజాస్వామ్యం గల పరిపాలన వ్యవస్థ ఈ దేశంలో ఆయనొక్కడే ఏమిచేయుటకు సాధ్యము కాదని భావించడం ఏ పాత్రం తెలివితక్కువదని కాదు. ఎందుచేతనంటే విశిష్టమైన అధికారాన్ని పీఠం ప్రధాని మంత్రి పదవిని చెపుటిన హరిజనుల రక్షణ కోసం, వారి శ్రేయోభివృద్ధి కోసం పని చేయడం సాధ్యము కావని భావిస్తున్నప్పుడు సామాన్య ఒక మంత్రిగా ఉన్నప్పుడు బాబూజీ గారు హరిజనులకి అని చేయలేదు. ఇవి చేయలేదన్న విమర్శ సమంజసమైనదిగా ఎలా అవుతుంది. అయినా హరిజన నాయకులు హరిజనులకు తమ మంత్రిత్వ శాఖకు సంబంధించిన కార్యక్రమాలలో ఏదైనా చేసిన దేశ రాజకీయ ధిక్కారాన్ని పాస్తగరం చేసుకున్న ఉన్నత కులం వారు ఆ కీర్తిని తమకు దక్కించుకుంటారు. తామే నిజమైన హరిజనుల హితైషులని చెప్పుకుంటూ హరిజనుల రాజకీయ నాయకత్వాన్ని ముందుకు రాకుండ అరికడుతూ ఉంటారు. ఎందుకంటే హరిజనుల రాజకీయ వాయకత్వ బహుళ ప్రచారానికి వస్తే వాళ్లు జనారణమవోట్లు ఇకముందు వీరికు పడవని భయంతో హరిజన నాయకులను రాజకీయాలలో ఉన్నత స్థాయికి రానివ్వరు. మంత్రిమండలి సమిష్టి నిర్ణయం పై లేదా హరిజనాభివృద్ధికి దోహదపడే మంత్రిత్వ శాఖలు పదిలోనో హరిజన నాయకులకు సమ న్యాయం దొరకదు. ఏదో ఇప్పుడు హరిజనుల పుణ్యభాగ్యమనారి. జనతా పార్టీ హరిజనునికి రాజకీయ నాయకత్వం అప్పగించింది. ఇలాంటి అవకాశ హరిజనులకి రావడానికి ఇంకా ఎన్నాళ్లు ఎదురు చూడలో చెప్పజలని మాట.

జనతా పార్టీకి వోటు వేసి హరిజనులు తెలివిలేని వాళ్లనా అనిపించుకొనుటకు కొందరు హరిజనులు సిద్ధంగా లేరు అని అంటున్నారు. అయితే వీరు అడుగుతున్నారు. హరిజనులు తెలివి లేనివారని అనిపించుటకు కొరకు ఏ పార్టీకి వోటు వెయ్యాలి. దేశాధికారాన్ని స్వశక్తితో చేపట్టని వారు పక్షాలకు. కిరిలాపక్షాలలో వున్న కాంగ్రెస్ పార్టీకా. హరిజనాభివృద్ధి నిరోధ వైతిక. గోడదల్ పార్టీకా. లేదా సంకీర్ణప్రభుత్వాన్ని నడిపించే ప్రజాస్వామ్య దేశంలో నెలకొల్పాలని ఉవ్విళ్లూరే ఇందిరా కాంగ్రెస్‌పార్టీకా. మరి హరిజనుల వైపు పోకుండ జాగ్రత్త పడలంటే ఏ పార్టీకివోట్లు వేయకుండ ఉండలి ?

పాలకత్వం, కులత్వం, కేవలం రాజకీయ పార్టీలో ఉన్నవారిలో పాత్రమైవున్నాయని భావించడం భావ్యం కాదు. దేవుని పవిత్ర ప్రతివాళ్లలో మతాచారానికి కట్టుబడి నడిచే ప్రతివాళ్లలో మతతత్వం కులతత్వం,వుటాలుకాబట్టి జనసమూహంలో, ఆర్. ఎస్. ఎస్. లో ఉండిన వ్యక్తులు పాత్రలమే పాలకత్వ, కులతత్వవాదులని దూషించడం న్యాయం కాజాలదు. ముఖ్యంగా ప్రజలు తమ ఆకలి అవసరాన్ని తీర్చి దిద్దుకుంటే చాలు. ముఖ్యంగా ప్రజలు తమ అనగా ప్రజలకు ఉద్యోగాలు, ఇతర ఆర్థిక సౌకర్యాలు ఉంటే చాలు. అలా చూసుకుంటే మన దేశానికి ప్రజాస్వామ్యం వ్యవస్థగల రాజ్యాంగం అవసరం ఎవరో ఒకరు చక్రవర్తిగా, రాణిగా, దేశాన్ని పాలిస్తే సరిపోతుంది. ఇలా ప్రజల కొరకు వెళ్లిన ప్రతినిధులన్న దేశ ప్రభువులుగా పరిగణించే తెగ పరిపాలన విధానం ఎందుకుండలి ?

— కె. వాగప్ప

శ్రీమతి గాంధీ భవిష్యత్తు



[శని—శుక్రులకు షష్ఠాష్టకం] [6.1.80 నుంచి కాలసర్ప యోగం]

శ్రీమతి ఇందిరాగాంధి రానున్న ఎన్నికల్లో నెగ్గి, ప్రధానమంత్రి కాగలరని శ్రీ గాళ్ల నరసింహార్యులు గారు వ్రాసిన దానిని ఖండిస్తూ, విద్వాన్ బండిగారు ఇచ్చిన వివరం సరిగాలేదు. దానిని తీవ్రంగా ఖండిస్తున్నందుకు వీజ్ఞులు గ్రహింపగలరు.

[1] 'ఆమెకిప్పుడు శని మహాదశలో శుక్రభుక్తిలో శని అంతరం జరుగుతున్నది. 'షష్ఠాష్టక శకటయోగం' అని వ్రాసినారు.

లగ్నంలో ఉన్న దశానాధుడు శని సప్తమ అష్టమాధిపత్యాన్ని పొందివున్నాడు. చంద్ర లగ్నాత్తు దశానాధుడు లగ్న, ధనాధిపత్యాలు కలవాడు చంద్రలగ్నాత్తు సప్తమంలో వున్నాడు. సప్తమ శనికిస్థానం బలం ఎక్కువ.

రాగా లగ్న శని,షష్ఠశుక్రుడు "....శనిజన్మ.... భృగుపుత్ర...." అన్న వారిక రీత్యా దశానాధ భుక్తినాధులై అరిష్టకారకులైనప్పటికీ షష్ఠరాహువు వల్ల అరిష్టభంగమయింది. కనుక ఆ ఇద్దరూ బలులే అవుతారు.

వర్తమాన దశానాధుడైన శని అష్టమాధిపత్య దోషం వల్ల గత ఎన్నికల్లో దెబ్బతిన్నే వోడించాడు. జైలుకి పంపించేడు. కారణం అప్పుడు గోచార రీత్యా అష్టమ శని నడుస్తున్న కాలం. గత నవంబరు 3వ తేదీతో అష్టమ శనితీరిపోయింది. కనుక ఇప్పుడు అష్టమాధిపత్య దోషం మరింక లేదు. ఒకసారి దెబ్బకొట్టిన ఏ పాపగ్రహమూ రెండోసారి దెబ్బకొట్టదు. అందుకు నిదర్శనం చిక్కమగళూరులో ఆమె సాధించిన విజయమే.

[2] 'గోచార రీత్యా కూడా అష్టమంలో గురు కుజ రాహువులు అనిష్ట స్థానంలో అశుభులై వున్నారు' అని వ్రాసినారు. రాశి చక్రంలో గురుశుక్రుల రాశి పరివర్తనవల్లను, గురుక్షేత్రంలో రాహువు వున్నందువల్లను ఈ జాతకంలో గురు చండాలయోగం సంభవించింది. అందువల్ల గురువు చండాలుడై బలహీనుడు కాగా రాహువు బ్రాహ్మణుడై బలవంతుడైనాడు. కనుక గోచార గురువు ఈ జాతకురాలికి ఎంత అనిష్టస్థానంలో వున్నప్పటికీ బలహీనుడే అవుతాడు తప్ప బలవంతుడు కాలేడు. పైగా గురురాహు పరిద్దరూ గోచారంలో ఏకరాశిగతులై చారచేస్తున్నారు కూడా!

అంతేకాకుండా పంచమ రాజ్యాధిపతి అయిన కుజుడు కర్కాటక లగ్నానిమోగకారకుడై వుండి జాతకంలో ద్వితీయములో [సింహంలో] వున్నాడు. ఇప్పుడు గోచార కుజుడు గురు రాహువులతో కలిసి చార చేస్తూ వున్నాడు. ఇప్పుడు గోచార కుజుడు తన సహజ స్థానాన్ని చేరి సహజ భాగాల్ని అధిగమించి చారచేసే సందర్భంలో జాతకురాలికి యోగాన్ని కలుగజేస్తాడు.

గోచారరీత్యా గాని, జాతకరీత్యాగాని "సింహ రాహువు సింహసనాధిపత్యాన్ని ఇస్తాడు" మకర రాహువు మకుటంలేని మహారాణి చేస్తాడు అన్నవి జ్యోతిషంలో కారికలు. ఆ రీత్యా జాతకురాలికి వర్తమాన గోచార రాహువు, లగ్నాత్తు విక్రమ స్థానాధిపత్యం చంద్ర లగ్నాత్తు భాగ్యస్థానాధిపత్యం కలిగినట్టి సింహరాహువు. కనుక గోచార కుజ గురు రాహువులు అష్టమ వారలో ఉన్నప్పటికీ జాతకురాలికి యోగదాయకులే.

ఇకపోతే, 6—1—80 నుంచి కాలసర్పయోగం అని వ్రాస్తూ, "రాష్ట్రపతి అయినా కావచ్చునేమో గాని ప్రధానిమాత్రం కాజాలదు' అని వ్రాయడం గమనించదగిన హంశం! ఏమంటే ఈ జాతకంలో కాలసర్పయోగం లేదు. ఇక గోచారరీత్యా రాహుకేతుల మధ్య గ్రహాలన్నీ ఉన్నప్పటికీ రాహువుతో గ్రహాలు కలిసి ఉన్నందున, ఇది కాల సర్పయోగం అని అన్నించుకోదు. ఇది అసహ్యకాలసర్పయోగం అవుతుంది. అదేగా ఇప్పుడు జన్మించిన సింహ, లగ్న, కుంభ లగ్న జాతకులకు మాత్రమే! అంతేగాని శ్రీమతి గాంధి జాతకానికి ఇది వర్తించదు!!

కాగా, విద్వాన్ బండిగారు "రాష్ట్రపతి అయినా కావచ్చు గాని" వ్రాసిన దాన్ని బట్టి వారి గ్రహాలో రాష్ట్రపతి పదవి చిన్నదేమోనని అన్నిస్తున్నది. ప్రధానిని నియమించే అధికారం రాష్ట్రపతిదే కాని, రాష్ట్రపతిని నియమించే అధికారం మాత్రం ప్రధాని ఒక్కరిదీకాదు! ఈ విషయం విజ్ఞులు గ్రహింపగలరు.

— భారవి

శ్రీ రాజరాజేశ్వరీ జ్యోతిషాలయం,
13, సతేశయ్యర్ వీధి,
టి. నగరు, మద్రాసు—17.

[పై రెండు చక్రాలు డిసెంబర్. 30వ తేదీన ప్రచురించిన విద్వాన్ బండి వ్యాసంలోనివి]

ఆస్ట్రేలియాపై వెస్టిండీస్ విజయం

మెల్‌బోర్న్, జనవరి 1 : ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌ల మధ్య ఇక్కడ జరిగిన రెండవ క్రికెట్ టెస్ట్‌లో వెస్టిండీస్ నేడు ఆస్ట్రేలియాను 10 వికెట్ల తేడాతో వోడించింది.

టేబుల్ టెన్నిస్

ధార్వార్, జనవరి 1 : ఇక్కడ లీగ్ ప్రాతిపదికపై జరిగిన అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయ టేబుల్ టెన్నిస్ పోటీలో బెంగుళూరు జట్టు విజయం సాధించింది.

మద్రాసు జట్టు రన్నర్స్‌గా వచ్చింది.

మహిళల విభాగంలో ఢిల్లీ జట్టు విన్నర్స్‌గాను, బొంబాయిజట్టు రన్నర్స్‌గాను వచ్చాయి.



లేఖలు

పలుచగా ఉన్నాయి

ఆర్యా, ప్రస్తుతం చెలామణిలో ఉన్న 1,2,5,10,100, 20, 50, రూ. నోట్లలో 1, 2 రూ. కరెన్సీ నోట్లు పలుచగా ఉండటం వలన ఎక్కువ రోజులు వాడకానికి రాకుండా చిరిగిపోవటమో లేక రంధ్రాలు పడి పనికి రాకుండా పోవటమో జరుగుతున్నది.

ఈ నోట్లు త్వరగా పాడవుట వలన చిల్లర దూకాణదారులు వాటిని తీసుకోవటానికి తిరస్కరిస్తున్నారు. ప్రభుత్వం ఈ నోట్లను మరింత దళసరిగా ముద్రించాలని మనవి చేసుకుంటున్నాను.

తులసి రామయ్యసెట్టి, పల్లె కుప్పం, వయా రామకుప్పం, [చిత్తూరు].

భారత్ పేట్ విధి

ఆర్యా, దాదాపు 95 వేల జనాభాగల ఆదోని అవరిశుద్ధమునకు ఆలవాలమైనది. ముఖ్యముగా ఈ వీధిలోని వంకమురుగు నీటి కాలువలో పెంట కుప్పలతో నిండిపోయి పందులకు, కుక్కలకు నివాస స్థలమైనది. ఈ వీధిలోని ప్రజలు నానా యాతనలకు గురి యగుచున్నారు. ఈ వంకలో వాహనములు ప్రవేశించి కాలువను పనిస్తరముగా చేయుచున్నవి..

ఈ వీధిలో రోడ్లు వేసి, కాలువలు నిర్మించమని అధికారులకు ఎన్ని విజ్ఞప్తులు సమర్పించినను వారు ఏ మాత్రము శ్రద్ధ వహించక పెడ చెవిని పెట్టుచున్నారు. ఈ వంకలో దోమల బెడద విపరీతమగుచున్నది. ఆదాయము హీనంగా లేదు గనుక ఈ వంకలో రోడ్లు వేయుట కష్టమైన పనిగాదు. ఈ పట్టణపు కమిషనరుగారు రోడ్లు వేయించుటకు సత్వరమైన చర్యలు గైనవలయునని మా ప్రార్థన.

ఎస్. ఆర్. రావు, కేర్‌సకరాయ్ శూరన్న గోపాలరావు, చేనేత వ్యాపారులు, ఆదోని, 5188301.

మా జి. స. ఉ. పా.

ఆర్యా, మా గ్రామమందు [తాళ్లపాక] 5 సం. నుండి జ. ప. ఉ. పా. ఉండగా, అందులో యింత వరకు తగిన సిబ్బంది లేదు. కేవలం 6 మంది ఉపాధ్యాయులు చే నడుపబడుచున్నది. కొన్ని తరగతులు, భవనములు లేక అరుబయట జరుగుచున్నవి. అసలు నిధులు లేవు. ఉన్నవి పూరి కొట్టములు. కాన వీరు మా వూరుపై దయదలచి, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తేగలరని ఆశిస్తున్నాను.

టి. నీలకంఠేశ్వరరాజు, తాళ్లపాక, వయా యన్నూరు, రాజంపేట తాలూకా, [కడప].

గ్రామీణ వైద్యులు

ఆర్యా, పంచాయితీరాజ్య డిపార్టుమెంటులో సమితి ఆదీనంలో యున్న గ్రామీణ వైద్యులకు వేతనాల విషయంలో తగు వ్యాయము జరుగుటలేదనుటలో అతిశయోక్తిలేదు. 1975 లో. ఆర్. ప్రసాద్ [పేరివిజన్ కమీషనర్] గారు గ్రామీణ వైద్యులకు పైము స్కేల్సు 290—11—520గా రికమెండ్ చేసియుండిరి. అది నేటి వరకు అమలు జరుగలేదు. 1979లో పేరివిజన్ వారు మరియొకసారి రికమెండు చేసినప్పటికి వారిపట్ల ప్రభుత్వము అశ్రద్ధ చూపుచున్నదనుటలో సందేహములేదు. వైద్యునికీ, క్రింది తరగతిలో పని చేయుచున్న "పేషన్"కి నెలకు రూ 290 లు పొందుతున్నను అదే డిస్పెన్సరీలో పనిచేయుచున్న వైద్యునికి నెలకు రూ 200 లు సబ్సిడీ యిచ్చుచున్నారు. యిదివిచారించవలసిన విషయం. ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు తగు ప్రోత్సాహకరంగా వేతన నిర్ణయం వారు సూచించిన మేరకు స్కేలు ఇప్పించమని ప్రార్థించుచున్నాను.

డా. ఎ. వి. సుబ్బారావు, సెక్రటరీ,తూ. గో. జిల్లా ఆర్. ఎం. పి. అసోసియేషన్, అంతర్వేదిపాలెం—533252.

శుభత అవసరం

ఆర్యా, పాలకొల్లు మున్సిపాలిటీలో బస్ స్టేండు వద్దనున్న కూరగాయల మార్కెట్టు వద్ద దాని చుట్టు ప్రదేశంలోనూ, మార్కెట్టుకు దారిలోను ఎల్లప్పుడు మురికితోనూ, పారిశుద్ధ్యములోనూ నిండి చాల దుర వాసనగా ఉంటుంది. దీని వల్ల మార్కెట్టుకు వెళ్లే వారికే కాకుండా లచట చుట్టుప్రక్కల కూడా ఇబ్బందిగా ఉంది. మురికి కాలవలో ఉండే దోమలు, సూక్ష్మాంగ జీవులు వలన ప్రజలకు మలేరియా మొదలైన వ్యాధులు సోకే అవకాశము ఎంతైన ఉంది. దీని విషయమే అధికారులు వెంటనే వర్య తీసికొని మార్కెట్టుకు వీలైన రోడ్లను, మురికి కాలవకు సరియైన గట్టును ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాను.

వి. ఎస్. ఎస్. వి. ప్రసాద్, పాలకొల్లు, [ప. గో.].

శోచనీయము

ఆర్యా, నెహ్రూ భారతదేశము రంగు జాతికి చెందిన ఆంగ్లేయునిగా వుండే వారనీ ఆయన రోపళాయిష్టమైన ఆర్థిక విధానాలే దేశములో ఈ నాటికి ప్రధానమైన సమస్యలకు ఇబ్బందులకు కారణమని, ప్రధాన మంత్రి చరణసింగ్ విమర్శించడము చాల బాధపడ్డాను. నెహ్రూకు ప్రధాన మంత్రి పదవి కట్టపెట్టారని మన మహాత్మ గ

సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

టెండరు నోటీసు

కెండిడ్డ కాలంపాటు ఆంధ్రప్రదేశ్ నందు గల ఈ దిగువ తెల్పిన సెంట్రల్ వేర్ హౌసుల వద్ద గల వివిధ డిపాజిటర్లకు చెందిన ఆహార ధాన్యములు, పరుపులు లేదా తెరియువరచబడు వీలేని వస్త్రుల స్టాకులను స్యాండ్లింగ్ చేయుట రవాణా చేయుటకై కాంట్రాక్టర్లుగా నియమించబడుటకు సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ) చే సీలు చేసిన పర్సం టెండరు కోరబడుచున్నవి.

క్రమ సం.	కేంద్రం పేరు	టెండరు ఫారం అమ్మకం ప్రారంభమగు తేదీ	అమ్మకము ముగియు తేదీ	సీలు చేసిన టెండర్లు చేరవలసిన ఆఖరు తేదీ	టెండర్లు తెరువబడు తేదీ
1.	హైదరాబాదు	2.1.1980 నుండి	17.1.1980	9.1. 1980 మ. 3 గం.	19.1.1980 మ. 3.30 గం.
2.	విజయవాడ	2.1.1980 నుండి	17.1.1980	21.1.1980 మ. 3 గం.	21.1.1980 మ. 3.30 గం.

టెండరు ఫారములకు మరియు ఇతర వివరాలకుగాను రు. 15 (పదిహేను రూపాయలు మాత్రమే) ను లాభంగా చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) ఆ యా సెంట్రల్ వేర్‌హౌసుల వేర్‌హౌసు మేనేజర్లనుండి మరియు రీజనల్ మేనేజర్, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, హైదరాబాదునుండి పొందవచ్చును. ఆసక్తిగల టెండరుదారులు పని స్వభావాని తెలుసుకొనుటకుగాను, టెండర్లను దాఖలు పరచుకుముందే టెండరు నియమ నిబంధనలను క్షుణ్ణంగా తెలుసుకొని పని జరుగు స్థలాన్ని చూసుకొనవలసినదిగా కోరబడుచున్నారు. అన్ని విధాల భర్తీ చేయబడిన టెండర్లతో పాటుగా తగిన అధికారినుండి పొందిన సాల్వెన్సి సర్టిఫికేటు లేదా బ్యాంకు తిరస్కృతి పొంది జత పరచి సీలు చేసిన కవరునందుంచి కవరు పై భాగాన పని పేరు (వాసి, రీజనల్ మేనేజర్, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ పోస్టు బాక్స్ నెం. 54, హనుమాన్ టెంపుల్ సమీపం, 11–5–422 ఎ, అడికీకాపూల్, హైదరాబాదు– 500004 కు పై తెల్పిన కార్యక్రమం ప్రకారం చేయుటకు వలయును. పరుపు టెండర్లు పై అంశముల వారు కాగోరు టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

హైదరాబాదు—500004
27.12.1979

వి. నాగేశ్వరరావు,
రీజనల్ మేనేజర్.
ఫోను నెంబర్లు 36114, 221832.

Andhra Pradesh State Electricity Board

టెండరు నోటీసు

ఈ క్రింది పెయింటు చేయుటకై రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లు ప్రతివానికి ఎదురుగాచూపిన తేదీల లోపల జూనియర్ టెండింగ్ ఇంజనీరు, టి. ఎల్. సి./హైదరాబాద్‌వారిచే అందుకొనబడును.

క్రమ సం.	స్టేషన్ పేరు	పని వివరణ	కాంట్రాక్టు స్వభావం	టెండరు వెల్లించవలసిన రూపాయలు	టెండరు షెడ్యూళ్ళ జారీ పోస్టుద్వారా	టెండరు షెడ్యూళ్ల జారీ స్వయంగా	అందుకొనబడు తేదీ	టెండరు షెడ్యూళ్ల అమ్మిక స్వయంగా	టెండరు షెడ్యూళ్ల అమ్మిక పోస్టుద్వారా
				రూ.				రూ.	రూ.
1.	TLCH/ Civil/ 59/79	కేస్–I నందు దిగువ సీలేరు– టౌన్‌షిప్ 220కె.విలైను మార్గం పొడవున వెట్టు మరియు ఆడమిని తొలగించుట.	కె–2	7,500	17.1.80 నుండి 27.1.80	17.1.80 నుండి 1.2.80	4.2.80	20	25
2.	TLCH Civil/ 60/79	కేస్–II నందు దిగువ సీలేరు– టౌన్‌షిప్ 220 కె.వి.లైను మార్గం పొడవున వెట్టు మరియు ఆడమిని తొలగించుట.	కె–2	7,500	—డిటో—	—డిటో—	—డిటో—	20	25
3.	TLCH Civil/ 61/79	భిలాయ్‌నుండి టి. ఎల్.సి. స్టోర్సు / కడియంనకు టి.ఎల్.సి. పైపు టవర్ పరుగులు రవాణాచేయుట	కె–2	2,750	—డిటో—	—డిటో—	—డిటో—	20	25
4.	TLCH Civil/ 62/79	[illegible] 132కె.వి. సబ్‌స్టేషన్‌వద్ద ప్రధాన మరియు ఆక్సిలరీ స్విచ్చర్లకు మరియు ట్రాన్సు ఫార్మర్ స్టాండ్స్ కొరకై పునాదులు చేయుట.	కె–2	6,000	—డిటో—	17.1.80 నుండి 2.2.80	5.2.80	20	25
5.	TLCH Civil/ 63/79	భీమవరం 132 కె. వి. సబ్‌స్టేషన్‌వద్ద కేబుల్ డక్ట్‌ల నిర్మాణం.	కె–2	1,500	—డిటో—	—డిటో—	—డిటో—	20	25
6.	TLCH Civil/ 64/79	భీమవరం 132 కె.వి. సబ్‌స్టేషన్ వద్ద నివాస భవనముల నిర్మాణం.	ఎల్.ఎస్	6,780	—డిటో—	—డిటో—	—డిటో—	23	35
7.	TLCH Civil/ 65/79	తిరువూర 132కె.వి. సబ్‌స్టేషన్ వద్ద ప్రధాన మరియు ఆక్సిలరీ స్విచ్చర్ల కొరకు మరియు ట్రాన్సు ఫార్మర్ స్టాండ్స్‌కు పునాదులు చేయుట.	కె–2	3,750	—డిటో—	17.1.80 నుండి 4.2.80	6.2.80	20	25
8.	TLCH Civil/ 66/79	కాకినాడ 132 కె. వి. సబ్‌స్టేషన్‌వద్ద కేబుల్ డక్టుల నిర్మాణం.	కె–2	1,500	—డిటో—	—డిటో—	—డిటో—	20	25
9.	TLCH Civil/ 67/79	కాకినాడ 132 కె.వి. సబ్‌స్టేషన్‌వద్ద కంట్రోల్ హౌస్ నిర్మాణం	ఎల్.ఎస్	2,625	—డిటో—	—డిటో—	—డిటో—	30	35
10	TLCH Civil/ 68/79	కాకినాడ 132 కె. వి. సబ్‌స్టేషన్‌వద్ద ప్రత్యేక F టైపు కాలరల్ నిర్మాణం.	ఎల్.ఎస్	1,200	—డిటో—	—డిటో—	—డిటో—	30	35
11.	TLCH/ Civil/ 69/79	నరుకు 132 కె.వి. సబ్‌స్టేషన్‌వద్ద నివాస భవనము నిర్మాణం.	ఎల్.ఎస్	6,000	—డిటో—	—డిటో—	7.2.80	30	35
12.	TLCH/ Civil/ 70/79	నరుకు 132 కె.వి. సబ్‌స్టేషన్‌వద్ద ప్రత్యేక, F టైపుక్వారల్స్ నిర్మాణం	ఎల్.ఎస్	1,200	—డిటో—	—డిటో—	—డిటో—	30	35
13.	TLCH Civil/ 71/79	కొత్తగూడెం — మణుగూరు 220 కె.వి లైను మార్గం పొడవున వెట్టు మరియు ఆడమిని తొలగించుట.	కె–2	టెండరు విలువలో 2½ శాతం	—డిటో—	—డిటో—	—డిటో—	20	25
14.	TLCH Civil/ 72/79	నిజామాబాద్ 132 కె.వి. సబ్‌స్టేషన్‌వద్ద డి.జి. టైపు క్వారలు నిర్మాణం.	ఎల్.ఎస్	2,400	—డిటో—	—డిటో—	—డిటో—	30	35

టెండర్లు ప్రతివానికి ఎదురుగా చూపిన తేదీలయందు మ. 3 గం. వరకు పై అధికారి కార్యాలయమునందు అందుకొనబడి అదే రోజు సా. 4 గం. లకు ఆ సమయంలో హాజరైన టెండరుదారుల లేదా వారి అధికార ప్రతినిధులసమక్షంలో తెరువబడును.

టెండరు స్పెసిఫికేషన్లు పోస్టు ద్వారా పొందగోరువారు, సంబంధిత టెండరు స్పెసిఫికేషన్ స్వయంగా లభ్యమగు పనిదినాలలో పై పని తెలిసిన తేదీలకు ముందు అనగా కార్యాలయం పనిచేయు వేళలయందు అందుకొనబడును. ప్రతి నిర్దిష్టమైనదిగా చూపిన టెండరు స్పెసిఫికేషన్ల ఖరీదును: ఎ. పి. ఎస్ ఇ. బోర్డు కరెంట్ (రసీట్ నెం/: సం. 4 (పి) ఆఫ్ ఎల్. సి. పబ్లిక్ హైదరాబాద్ అను పేరుతో హైదరాబాద్ నందలి ఏదేని షెడ్యూల్డ్ బ్యాంకునందు. చెల్లింపబడునట్లు డ్రాఫ్టుగా పంపి పై తెలిపిన చిరునామాకు తపాలా పంపవలెను. ఇతర విధములైన చెల్లింపులు అంగీకరింపబడవు. గడువులోపే పిదప టెండరు స్పెసిఫికేషన్లకొరకై పంపు అభ్యర్థనలు తిరస్కరింపబడును.

టెండరు స్పెసిఫికేషన్ల ఖరీదు ఎటి వసిన తులయందును తిరిగి యివ్వబడదు.

గడువు లేదీవాడు మ. 3 గం. దాటి అందుకొనబడు మరియు సరియైన వివరణలు లేని టెండర్లు తిరస్కరింపబడును.

(సం) కె. ఆదిశేషారెడ్డి,
మేనేజింగ్ ఇంజనీర్.
టి. ఎల్. సి., హైదరాబాద్—500004.

తంతి: SE LICON ఫోన్: 32017.
DIPR No. 210/C4/Adv1/79.

వెనక్కు జరిగిన భారత కాలమానం

న్యూఢిల్లీ, జనవరి 1 : విన్న అర్ధరాత్రి భారతకాలమానంలో ఒక సెకండు వెనక్కు జరిగింది. నేషనల్ ఫిజికల్ లేబరేటరీ వారు నిర్వహించిన ఈ సవరణ ప్రకారం గడియారాలన్ని ఒక సెకండు వెనక్కు త్రిప్పడం జరిగింది.

ఖగోళశాస్త్రము, ఖగోళ భౌతిక విజ్ఞాన శాస్త్రము, అంతరిక్ష విజ్ఞాన శాస్త్రములకు సంబంధించిన పరిశోధనలకు, రోజువారి కార్యకలాపాల నిర్వహణకు ఈ సవరణ అవసరమయిందని నేషనల్ ఫిజికల్ లేబరేటరీ ఒక పత్రంలో వివరించింది.

భూగోళ కాలమానానికి, పరమాణు కాలమానానికి మధ్య స్వల్ప వ్యత్యాసం ఉంది. ఖగోళ శాస్త్ర కాలమానం భూగోళ పరిభ్రమణంపై ఆధారపడి ఉంటుంది. భూగోళంపై వివిధ అంతరిక్ష శక్తుల ప్రభావం వల్ల భూగోళ పరిభ్రమణ వేగం తగ్గుతున్నది.

ఈ పరిభ్రమణ వేగం తగ్గుదలను పరమాణు కాలమానంతో పోలిస్తే ఏడాదికి ఒక సెకండు అనగా రోజుకు సెకండులో వెయ్యింట మూడు వంతులు తగ్గుతున్నది. అందువల్ల నిర్ణీత క్షణంలో ఈ కాలమాన సవరణ అవసరమైందని కూడా అందు వివరింపబడింది.

ఖగోళ పరిశీలనలు, ప్రపంచ మందంతటా ఉన్న అణుగడియారాలపై ఆధారపడి, పారిస్‌లోని ఒక అంతర్జాతీయ సంస్థ సవరణకు సంబంధించిన ఈ గణనాన్ని నిర్వహించి ప్రకటించింది.

ఇరాన్‌కు బహిష్కరణ మండలి ఆదేశం

ఐక్యరాజ్యసమితి, జనవరి 1 : టెహరాన్‌లోని అమెరికా బందీలను జనవరి 7వ తేదీలోగా విడుదల చేయాలని భద్రతామండలి నేడు ఆదేశించింది. ఇరాన్ ఈ ఆదేశాన్ని పాటించకపోతే విధింపవలసిన ఆంక్షలను అమోదించడానికి ఆలోచన లిరిగి సమావేశం కావాలని భద్రతామండలి నిశ్చయించింది.

ఈమేరకు అమెరికా ప్రతిపాదించిన తీర్మానం 11—0 వోట్లతో నెగ్గింది. నాలుగు సభ్యదేశాలు వోటింగ్‌లో పాల్గొనలేదు.

వోటింగ్‌లో పాల్గొనని దేశాలలో సోవియట్ యూనియన్ చెకోస్లావాకియా, కువైట్ బంగ్లాదేశ్ ఉన్నాయి.

సమష్టిగా తీర్మాన పాఠం సమర్పణ పై నిబంధ దేశాలతో అంగీకారం సాధించడానికి తీవ్రంగా చేసిన కృషి విఫలమయిన తర్వాత అమెరికా ఈ తీర్మానాన్ని సమర్పించింది.

పదవీచ్యుతుడయిన షాను అమెరికా మంచి స్వదేశానికి పంపాలని కోరుతూ నవంబర్ నాలుగవ తేదీన టెహరాన్‌లోని ఇస్లాం యువ జనులు అమెరికా రాయబార కార్యాలయంలోని వారిని బందీలుగా పట్టుకున్నారు. వారి విడుదలను కోరడానికి సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాల్డ్‌హీం మరికొద్ది సేపటిలో ఇరాన్ బయలుదేరతారనగా మండలి ఈ తీర్మానాన్ని అమోదించింది.

కాబూల్‌లో రష్యా సైన్యాలతో సంకుల సమరం

ఇస్లామాబాద్, జనవరి 1 : కాబూల్‌లో విన్న రష్యా సైన్యాలకు, మాజీ అధ్యక్షుడు అమీన్ మద్దతుదార్లకు మధ్య సంకుల సమరం జరిగినట్లు ఇంటికి వార్తలందాయి.

గత గురువారం సోవియట్ నిర్వహించిన తిరుగుబాటు తతంగంలోకల్లా ఇది పెద్ద పోరాటమని, 90 నిముషాలు సాగిందని కాబూల్‌లోని దవుత్య కార్యాలయాల నుండి ఇంటికి సమాచారం అందింది.

నిన్నరాత్రి అందిన సమాచారం ప్రకారం కాబూల్‌లో అమెరికా రాయబార కార్యాలయానికి దాపుల ఉన్న కాబూల్ రేడియో స్టేషన్‌వద్ద జరిగిన ఈ పోరాటంలో టాంకులు, సాయుధ వాహనాలు వాడబడ్డాయని తెలియ జేయబడింది.

కాంగ్రెసు (ఐ)కి ఎ. ఐ. టి. యు. సి. సంఘాల మద్దతు

న్యూఢిల్లీ, జనవరి 1 : లోక్‌సభకు జరగనున్న ఎన్నికలలో ఇందిరా కాంగ్రెసుకు మద్దతు నివ్వాలని ఐ. ఎన్. టి. యు. సి. నిర్ణయించుకున్న తర్వాత హిందూ మజ్దూర్ సభ, ఎ. ఐ. టి. యు. సి.లకు సంబంధించిన సంఘాలు కార్మికులు కూడా కొన్ని చోట్ల ఇందిరా కాంగ్రెసు అభ్యర్థులను బలపరుస్తున్నారని, ఇందిరా ఎ. ఐ. సి. సి. కార్మిక విభాగం నిన్న ప్రకటించింది.

దేశవ్యాప్తంగా ఇందిరా కాంగ్రెసు అభ్యర్థుల పక్షాన బ్రహ్మాండమయిన ఉత్సాహం దృష్ట్యా మద్దతునివ్వటం కార్మిక విభాగానికి వార్తలు అందాయని ఈ విభాగం కార్యదర్శి దినాన్‌ద్వారకా ఢిల్లీ నిన్న ఒక ప్రకటనలో తెలియ జేశారు.

విజయవాడలో

విద్య విజయం తథ్యమని సిటీ కాంగ్రెస్ (ఐ) ప్రకటన

విజయవాడ, జనవరి 1 : విజయవాడ స్థానంలో కాంగ్రెస్ [ఐ] అభ్యర్థి శ్రీమతి విద్య విజయం తథ్యమని సిటీ కాంగ్రెస్ [ఐ] కార్యదర్శి శ్రీ ఎస్. వి. రామారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నికార్దు మందో తప్ప అధిక సంఖ్యాకులు కాంగ్రెస్ [ఐ] లో చేరిపోయారని, ఇతర పార్టీల తరపున పోటీచేస్తున్న అభ్యర్థులు వ్యక్తిగత ప్రాబల్యం మీద 5 శాతం వోట్లు మాత్రమే చీల్చుకోవచ్చునని ఆయన వివరించారు.

చిల్లకల్లు, నందిగామ, కంచికచర్ల, మైలవరం, తిరువూరు, విస్సన్నపేట, కంకిపాడు నమితులకు చెందిన అన్ని ప్రాంతాలలోను శ్రీమతి విద్య ప్రచారంపూర్తి చేసుకుని, పట్టణంలో కూడా ప్రచారాన్ని ప్రారంభించారు.

నందిగామ సంస్థాగత కాంగ్రెస్ [ఐ] కార్యకర్తలు కమ్మూరిబాబు పేట, గిరిపురం, ఆంధ్రకేసరి కాలని, నెహ్రూనగరం, బాడవ, ఉడ్‌పేట, లక్ష్మీపురం, శాంతినగరం, మొగల్ రాజపురం ప్రాంతాల్లో నారేగింపుగా తిరిగి ప్రచారం చేశారు.

25వ వార్డులో శ్రీ శిరివురు కొట్యేశ్వరరావు శ్రీ ఆన్నంరాజు సత్యనారాయణ ప్రభృతులు కాంగ్రెస్ [ఐ] అభ్యర్థికి విజయం చేకూర్చవలసిందిగా కోరుతూ ప్రచారంచేశారు.

17వ వార్డులో కాంగ్రెస్ [ఐ] ఎన్నికల కార్యాలయానికి శ్రీ రావూరి మస్తాన్‌రావు ప్రారంభోత్సవం చేశారు.

కేదారేశ్వరరావుపేట, రైల్వేకాలనీలో జనతా ఎన్నికల కార్యాలయాలకు డా. కె. ఎల్. రావు ప్రారంభోత్సవం చేశారు.

పైజర్‌పేట్ల, ఐంబాడిపేట, కె. టి. రోడ్డు, రుద్రా మొహల్లా, మసీదు మున్నగు చోట్ల కూడా జనతా కార్యాలయాలు ప్రారంభమయ్యాయి. శేషయ్యవీధిలో జనతా కార్యాలయానికి శ్రీ గుంటూరు వెంకట్రావు ప్రారంభోత్సవం చేశారు.

మల్లికార్జునపేటలో శ్రీ బాయన అప్పారావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. డా. కె. ఎల్ రావు, డా. ఎం. డి. రామారావు ప్రభృతులు ప్రసంగించారు. కొత్తగుళ్లి వద్దనుండి డా. రావును నారేగింపుగా తీసుకుని వెళ్లారు.

దళితవర్గాల నాయకుని ప్రకటన

జనతా అభ్యర్థి డా. కె. ఎల్. రావువిజయం తథ్యమని కృష్ణాజిల్లా దళితవర్గాల నమ్మాళ్ళ ప్రధానకార్యదర్శి శ్రీ బి. ఎస్. భాస్కరరావు జిల్లాలో పర్యటించిన అనంతరం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

డా. కె. ఎల్. రావు నిష్కళంక, నిస్వార్థ ప్రజాజీవనానికి శరవేగంతో విస్తున్న జగజీవన్ రామ్ ప్రభావం తోడై, డా. రావు అత్యధిక మెజారిటీతో గెలుపొందగలరన్న దృఢనిశ్చయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

సిటీ లోకదల్ అధ్యక్షుడు శ్రీ చింతపల్లి అచ్చయ్య శ్రీ వరుమూరి కుటుంబరావు[చిన్నిల] నాయకత్వాన పలువురు లోక్‌దల్ కార్యకర్తలు అలంకార్ గాకీసు నుంచి ప్రారంభించి, కాలవ పేటలో ఇంటింటా మిత్రపక్షాల అభ్యర్థి శ్రీ దాసరికి విజయం చేకూర్చవలసిందిగా ప్రచారం చేశారు.

శ్రీ జాఫర్ షరీఫ్ నాయకత్వాన లోక్‌దల్ కార్యకర్తలు భవానీపురం, ఇబ్రహింపట్టణం, అడ్డరోడ్డు, కొండపల్లి, నైనవరం ప్రాంతాలలో శ్రీ దాసరి కి అనుకూలంగా ప్రచారం చేశారు.

ఇందిరా ప్రభంజనం ఎక్కడా లేదని పలు ప్రాంతాల్లో పర్యటించివచ్చిన శ్రీ జాఫర్‌షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు.

మిత్రపక్షాల సభ హెచ్చరిక

ఇందిర చెప్పే సుస్థిరతకు అర్థం శాశ్వత పాలన

తాడేపల్లిగూడెం, జనవరి 1 : మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తిరిగి అధికారంలోకి రావడానికి, ఉత్తర భారత దేశంలో తిరిగి కోల్పోయిన బలంను పుంజుకునేందుకు సుస్థిరత నినాదాన్ని చేపట్టిందనియు, ఆమె అనే సుస్థిరత అనే పదానికి శాశ్వత పాలన అని అర్థం అని ఇక్కడ జరిగిన మిత్ర పక్షాల బహిరంగ సమావేశంలో రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. గిరిప్రసాద్, అన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, తిరిగి ఇందిర అధికారంలోకి వస్తే, ఇంక ఎన్నికలు ఉండవనియు అన్నారు.

జిల్లా లోకదల్ నాయకులు, రాష్ట్ర రైతు సంఘ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఇందిరా కాంగ్రెసు, జనతా పార్టీల మధ్య ప్రత్యామ్నాయంగా మిత్ర పక్షాలు రంగంలోకి వచ్చాయని, దేశంలో అర్థిక సుస్థిరత నెలకొల్పబడాలంటే, కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి అయిన శ్రీ ఎం. వి. ఎస్. కవర్డీకి వోటు యిచ్చి గెలిపించాలని కోరారు.

11 సంవత్సరముల పాలనలో 17 రాష్ట్రాలలో 32 సార్లు ప్రభుత్వం పడగొట్టిన శ్రీమతి గాంధి, సుస్థిర పాలనేయడం కేవలం బూటకమని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జి. కె. సత్యం అన్నారు.

సోషలిస్టు, స్థానిక న్యాయవాది శ్రీ మెండు నరసింహారావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం కావాలో, నియంతృత్వ పాలన కావాలో తేల్చుకోవల్సిన అగత్యం వోటర్లమీద పడిందన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ, చరిత్ర కలిగిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అనియు, పోరాడనిదే ఏ సమస్యలు పరిష్కరించబడవనియు, ప్రస్తుతం పోటీ చేస్తున్న అభ్యర్థి శ్రీ కవర్డీ అన్నారు. ఏ ప్రభుత్వం అన్నా సక్రమంగా కొనసాగాలంటే ప్రతి పక్షాలు పటిష్ఠంగా ఉండాలనియు మిత్ర పక్షాలు బలపర్చిన కమ్యూనిస్టు పార్టీకి ఓటు యిచ్చి, తనను గెలిపించవలసిందిగా శ్రీ కవర్డీ కోరారు.

తొలుత ఉపన్యాసకులను తాళాబాగల్ సి.పి.ఐ. కార్యర్శి శ్రీ డి. విఠల్ రాజు వేదికపైకి ఆహ్వానించారు. సభకు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఇందుకూరి మబ్బరాజు అధ్యక్షత వహించారు. సభకు ముందుగా 5వేల మందితో కవర్డీ విజయానికి మద్దతుగా వ్యవసాయ కూలీలు, మిత్ర పక్షాల కార్మికులు, మహిళలు పట్టణ వీధులలో పూరేగింపు జరిపారు. సభావేదికవద్ద విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలు కార్టూనుల ప్రదర్శన, ఏర్పాటు చేశారు.

కొచిన్, జనవరి 1 : కేరళ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలకు సీట్లు సర్దుబాటు విషయమై కాంగ్రెసు [ఐ] నాయకత్వానగల ఐక్య ప్రజాస్వామిక ఫ్రంట్‌కు, జనతా పార్టీకి మధ్య ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం ప్రకారం 140 స్థానాలు గల శాసన సభలో 27 స్థానాలకు జనతా పోటీ చేస్తుంది.

ప్రజలలో ఏకాభిప్రాయం కలిగించడంలో విద్యార్థులు మహత్తరమైన పాత్రను నిర్వహించగలరన్నారు.

నియంతృత్వ శక్తుల ఆగడాలను, ప్రజాస్వామ్యపు మౌలిక విలువలను వోటర్లకు తెలియజేప్పాలని కరిషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీ ఎంచంద్రశేఖరరెడ్డి విజ్ఞప్తి చేశారు సభకు శ్రీ కె. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

సంజయ్ గాంధికి బహుముఖ పూర్తి మద్దతు

చిత్రదుర్గ, జనవరి 1 : శ్రీ సంజయ్ గాంధి రాజకీయాలలో ఉంటే పొరపాటు ఏమిటని ఇందిరా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్.ఎన్. బహుగుణ మొన్న కర్నాటకలోని చిత్రదుర్గ బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రశ్నించారు.

ఆయన విజయపుర, చిక్కబల్లాపూర్, తుంకూరు సభలలో కూడా ప్రసంగించారు.

సంజయ్‌గాంధి రాజకీయాలలో జోక్యం చేసుకుంటున్నారన్న సాకుతో శ్రీ దేవరాజ్ అర్సు కాంగ్రెస [ఐ] నుంచి వైదొలగారని ఓర్నాటకలో సంజయ్‌గాంధి గాని, శ్రీమతి ఇందిరాగాంధి గాని ఏ విధంగాను చోద్యం చూసుకోలేదని బహుగుణ అన్నారు.

ఒక వ్యక్తి కువూరుడు ఉన్నత ఎదనిని ఎంపికచేయడం నేరమా అని ఆయన అన్నారు. ఇంగ్లండ్‌లో చర్చిల్ ప్రధానిగా ఉన్నప్పుడు ఆయనకుమారుడు ఎం. పి. అని, అల్లుడు మంత్రి అని బహుగుణ పేర్కొన్నారు. అమెరికాలో కెనెడీ కుటుంబం కూడా ఇదుపంతోడేనని ఆయన అన్నారు.

కామున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అని ఆమె వద్ద నుంచి శుభకాంక్షలు తెచ్చానని ఆయన తెలిపారు.

విచ్ఛిన్నకర శక్తులు పెరుగుతున్నవని, జనతాపార్టీ ప్రయోగం నిష్ఫలమయిందని, అర్సు కాంగ్రెసు, జనతాపార్టీ ఒకటేనని ఆయన పేర్కొన్నారు.

నియంతృత్వ ప్రమాదం: నరేంద్ర హెచ్చరిక

తిరుపతి, జనవరి 1 : "దేశానికి మరోసారి నియంతృత్వ ప్రమాదం ముందుకు వస్తున్నది. అవకాశవాద, పదవీ వ్యామోహ రాజకీయ నాయకుల వల్ల ప్రజాస్వామ్యం పట్ల ప్రజలలో విశ్వాసం సడలిపోయి ప్రమాదం వచ్చింది" అని లోక్ అధికార్ [ప్రజా ఉద్యమం] రాష్ట్ర కన్వీనర్ శ్రీ చలసాని నరేంద్ర హెచ్చరించారు.

అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏర్పాటు చేసిన విద్యార్థుల సభలో శ్రీ నరేంద్ర మ్యూ అలిగా పాల్గొంటూ, ప్రజాస్వామ్యం మౌలిక సమస్యలను గురించి

లక్షాధిపతి కావటానికి మీరు
వేలకొలది రూపాయలు ఖర్చు చేయనవసరంలేదు.

60 నెలల పూర్తి పథకమునకు మీరు రు. 464 లు మాత్రమే చెల్లించండి లేక రు 24 లు వేలకొలది ప్రజలు గెలుపొందినారు. మీరుకూడా లక్షల రూపాయలు గెలువవచ్చును లేక రు. 250 లు బోనస్‌తో కలిపి మీ సేవింగ్స్‌ను తిరిగి పొందవచ్చును. త్వరపడండి ! కాలమే ధనము. మీ బహుమతులు ఎదురు చూస్తున్నవి. సభ్యత్వము త్వరితముగా పూర్తి అగుచున్నది మరియు అది పరిమితము మాత్రమే. మా మహాదేవి గ్రూప్ మొదటి డ్రా హైదరాబాద్‌వద్ద జరుగును. సమయము మరియు స్థలము కొద్ది రోజులలో ప్రకటించబడును. ఉచిత దరఖాస్తు ఫారం, స్కీము లిటరేచర్ కొరకు మీ సమీపంలోని బ్రాంచినిగాని, ఏజెంటునుగాని లేక మమ్ముగాని సంప్రదించండి/వ్రాయండి.

గుజరాత్ సేవింగ్స్

3-1-751, బ్యాంకు స్ట్రీట్, కోఠి
జాజ్‌మహాల్ హోటల్ ఎదురుగా,
హైదరాబాదు 500 001. టెలిఫోను: 57406
గాంధీనగర్, ఫీవర్ రోడ్డు,
విజయవాడ-3. టె. 72159
46-22-5 స్టేషన్ రోడ్డు
దోండపర్తి, విశాఖపట్నం–16.
1-6-51, మార్కెటు రోడ్డు క్లాక్‌టవర్‌వద్ద,
జగిత్యాల, కరీంనగర్ జిల్లా.
మజేదార్ స్టీవ్ మెడపైన, గాంధీచౌక్,
నిజామాబాదు.
1-6-5, శాస్త్రి రోడ్డు, కరీంనగర్.
రాష్ట్రపతి రోడ్డు, నల్గొండ.
3-8-27, షా బజార్, మహబూబ్‌నగర్,
23/11.40 నెరెల్లా భవనం, ఎల్లూరు,
బజారు, గుంటూరు-3.
16/177, వెంకట రోడ్డు, కర్నూలు.7
8-24-151 కె.వి.పి. భవనము,
మెయిన్ రోడ్డు, రాజమండ్రి.
71, చంద్రలోక్ భవనము
111 నరోజినిదేవి రోడ్డు, కోరమండల్
ఎదురుగా, నికింద్రాబాదు.
బస్సుస్టాండు దగ్గర, పి ఓ. నిర్మల్,
21-186 పెంపుకార్ ఫ్లోర్‌సహెడ్ స్ట్రీట్
కడప.

37-1-238, బ్రాంకు రోడ్డు, ఓంగోలు.
రాజ భవనము మునినపల్ బస్సుస్టాండు, రాజమండ్రి.
7-142 ప్రకాశ్ రోడ్డు, అనంతపురము
15° కె వి. మునినపల్ భవనము,
బ్రాంక్ రోడ్డు నెల్లూరు.
8-3-57 సుందర్ టాకీసు ఎదురు, ఖమ్మం-1.
ఆర్కెయ విలాస్ మెయిన్ రోడ్డు
మచిలీపట్నం పి.ఓ.
గడేపి భవన్, హనుమకొండ చౌరస్తా, వరంగల్.
బోసు రోడ్డు, రామకృష్ణ థియేటర్
ఎదురుగా, తెనాలి.
1-5-50 గంజ్ రోడ్డు, కామారెడ్డి.
వి.ఆర్. రావు భవనము, మెయిన్ రోడ్డు,
కాకినాడ
ఆర్యన్ బ్యాంకు రోడ్డు, బాబా దర్గా
లర్‌పాంపూర్-1
రాధికా హోల్ దగ్గర, వెమారెడ్డి
భవనము, కాకి
నిజాం ఆం 3 దర్గా బజార్, పాతబస్తీ
మునినపల్ భవనము, మెదక్
ఆలేటి
పి.వి. యన్.మదన్ శేషగిరి పిరి
చిత్తూరు.

పాత్ర బలము: 518. [illegible] రోడ్డు, బొంబాయి 400 002.
టెలిఫోను : 310605-310523 టెలి గ్రాము : గుజ రాత్ సేవింగ్స్
భారత దేశమంతటా బ్రాంచీలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్

తేది 1.2.1980 వ ప్రారంభం కావున్న జనరల్ నర్సింగ్ (ఇంగ్లీషులో) శిక్షణ పొందుటకు నిమిత్తమై ప్రవేశమునకు అవివాహిత స్త్రీ అభ్యర్థులనుండి నిర్ణీత పారమాల దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇట్టి చేసిన దరఖాస్తులను కింగ్ జార్జి హాస్పిటల్, విశాఖపట్నం, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, కాకినాడ, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, గుంటూరు, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, కర్నూలు, ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాదు, గాంధీ హాస్పిటల్, సికింద్రాబాదు, ఎం. జి. ఎం. హాస్పిటల్, వరంగల్‌లలోని జిల్లా నర్సింగ్ స్కూళ్లలో ప్రవేశమునకు ఆ యా హాస్పిటళ్లకు తే. 18.1.1980 వాడు లేక అంతకు ముందుగా దాఖలు పర్చవలెను. ఈ దరఖాస్తులను ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్ ద్వారా పంపనవసరంలేదు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ సర్వీసెస్‌కు పంపబడిన దరఖాస్తులు పరిశీలింపబడవు.

1. అర్హతలు : అభ్యర్థులు ఎస్. ఎస్. ఎల్. సి. / హెచ్.ఎస్. సి./10 వ తరగతి/మెట్రిక్ లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై / పూర్తి చేసి వుండుటకు.
2. వయస్సు: అభ్యర్థినులు 1—7—1980 నాటికి 17 సంవత్సరాలు తక్కువంత లేదా 30 సంవత్సరాలు మించకుండా వుండవలెను.
   జనరల్

పెండ్లి ముందు తర్వాత సంప్రదించి
నూతన శక్తి, నూతనయౌవనం, సంపూర్ణఆరోగ్యం పొందండి
Dr Z H ROY (Govt Regd)
ఆసియా క్లినిక్
విజయాటాకీస్ వద్ద విజయవాడ-2

కూటమిలో గొడవలపై అర్స్ వ్యాఖ్య

లోక్‌దళ్, కాంగ్రెస్(యు)లు కొన్నిచోట్ల దెబ్బ తినవచ్చు

మంగళూరు జనవరి 1: కాంగ్రెస్ [యు] పట్ల ప్రజలలో ప్రచండమయిన ఆదరణ ఉత్సాహం వున్నాయని రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో తమ పార్టీ ఘన విజయాన్ని సాధించగలదన్న నమ్మకం తనకు వున్నదని కాంగ్రెస్ [యు] అధ్యక్షుడు కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ విలేకరులకు చెప్పారు.

శ్రీ అర్స్ విలేకరులతో మాట్లాడుతూ తాను రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోను పర్యటించానని పార్టీ పట్ల ప్రజల ఆదరణ తనకు సంతృప్తిని కలిగించినదని చెప్పారు.

దేశంలోని ఇతర ప్రాంతాలలో మీ పార్టీ అవకాశాలు ఎలా వున్నాయని అడుగగా తాను కొద్ది రాష్ట్రాలలో మాత్రమే పర్యటించానని ప్రజలలో నవచైతన్యం వెల్లివిరుస్తోందని ఆయన సమాధానమిచ్చారు.

లోక్‌దళ్‌లో పొత్తు పొరబాటని ఇప్పుడు మీరు గావిస్తున్నారని అడుగగా పార్టీ వైఖరిని తాను స్పష్టం చేశానని తాను పార్టీ ఆధిపత్యాన్ని స్వీకరించక పూర్వమే పొత్తు కుదిరిందని ఆయన చెప్పారు.

కూటమిలో గొడవలను లోక్‌దళ్ కాంగ్రెస్ [యు] లు కొన్నిచోట్ల దెబ్బతిన వచ్చునని మీయిరా పార్టీ భవిష్యత్తును తాను చెడగొట్టదలచుకోలేదని శ్రీ అర్స్ తెలిపారు.

బెల్తంగడి మొదలయిన చోట్ల జరిగిన ఎన్నికల సభలలో శ్రీ అర్స్ ప్రసంగిస్తూ శ్రీమతి గాంధీ పాలలో బీదరికం బాగా పెరిగిందని బీదల సంఖ్య 1965 లో 35 శాతం వుండగా 1978 లో 45 శాతానికి పెరిగిందని ఆరోపించారు.



బందరు తాలూకా గూడూరు మేజరు పంచాయితీ గ్రామ ప్రజలు బందరు పార్లమెంటు సీటుకు జరిగే ఎన్నికలను బహిష్కరించాలన్న అఖిలపక్ష నిర్ణయాన్ని బ్యానర్ల ద్వారా ప్రకటించిన దృశ్యం.

యు. పి.లో ముగ్గురు లోక్‌దళ్ ఎం.ఎల్.ఏ.లు జనతాలో చేరిక

లక్నో, జనవరి 1: ఉత్తరప్రదేశ్ విధానసభ, [శాసన సభ] లోక్‌దళ్ సభ్యులు ఇద్దరు శ్రీ శ్రీరామ ద్వివేది శ్రీ అబ్దుల్ హఫీజ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేసి జనతా పార్టీలో చేరారు. మరోక లోక్‌దళ్ శాసన సభ్యుడు శ్రీ సుభపాల్ పాండే కొన్ని రోజుల క్రిందట రాజీనామాచేసి జనతాలో చేశారు.

అతికాలంలో అదసు కాంగ్రెస్ నామరూపాలు వుండవు: చెన్నారెడ్డి

రాయచూర్ జనవరి 1 కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ శీఘ్రంగా హిందీ నేర్చుకుని ప్రధాని పదవి నలంకరించి దేశప్రజల నుద్దేశించి ప్రసంగించాలని వుద్విగ్నులై తన్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి ఇక్కడ అరోపించారు.

కర్నాటకలో రెండు రోజుల పాటు ఎన్నికల ప్రచారానికై డాక్టరు చెన్నారెడ్డి ఇక్కడకు వచ్చారు.

శ్రీ అర్స్ జాతీయ నాయకులు కాగోరుతున్నారని ఎతిరోజూ ఒక దిన పత్రికలో ఏ ఐ సి సి అధ్యక్షుడుగా తన పేరును చూసుకొని పొంగి పోతున్నారని ఆయన ఒక బహిరంగ సభలో తెలిపారు.

అర్స్ కాంగ్రెసు నామరూపాలు లేకుండా పోవడానికి మరెంతో కాలం లేదని శ్రీమతి గాంధి ప్రచారంతో శ్రీ అర్స్ కర్నాటకముఖ్యమంత్రి పదవి నలంకరించి ఆమెపై ఇప్పుడు దుష్ప్రచారం గావిస్తున్నారని ఆయన ఆరోపించారు.

ప్రస్తుతం అర్స్ కాంగ్రెస్‌లో వేళ్లమీద లెక్కలెక్కెడ వాళ్లు మాత్రమే ఉన్నారనీ వారూ త్వరలోనే పార్టీని వదిలి పెట్టడం ఖాయమని ఆయన అన్నారు.

శ్రీ అర్స్‌కు ఒక కార్యక్రమంగానీ విధానం గానీ లేవనీ ఉదయం లోక్‌దళ్‌ను పొగిడి సాయంత్రం విమర్శించడం చేస్తున్నారని ఒక్కొక్కసారి జనతాను పొగడడం బట్టి ఆయన మనస్తత్వం ఏమిటో అర్థమవుతుందని ఆయన అన్నారు.

కమక్కు, శ్రీమతి గాంధికి మధ్య అభిప్రాయ భేదాలు కల్పించడానికి శ్రీ అర్స్ ఎంతో ప్రయత్నించారనీ, కానీ పాపం ఆయన ప్రయత్నాలు ఫలించలేదనీ శ్రీ రెడ్డి తెలిపారు.

పాత కర్నాటక కాంగ్రెసునాయకులందరూ ఇందిరా కాంగ్రెసులో చేరవలసిందిగా శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఆరస్‌తో స్నేహ సంబంధాలు పెంపొందించుకొని ఎతిరీజీల్ ఆయిల్‌ను తక్కువ ధరకు తెప్పించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించక పోవడాన్ని శ్రీ రెడ్డి ఆక్షేపించారు.

శ్రీమతిగాంధిని అరెస్టు చేయడం, ఆమెను ఆమె పార్టీని అప్రతిష్ట పాలు చేయడానికి ప్రయత్నించడం తప్ప శ్రీ చరన్‌సింగ్‌కు మరో పనిలేదనీ చెబుతూ, ఆయన చర్యలను ప్రజలు సమర్థించబోరనీ ఆయన హెచ్చరించారు.

గత 30 సంవత్సరాలుగా మహాత్మాగాంధి నెహ్రూ, శాస్త్రి, శ్రీమతిగాంధి కృషి చేసి దేశానికి అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిపెట్టగా జనతాపార్టీ రెండున్నర సంవత్సరాల పాలనలో అపఖ్యాతి పాలుచేశారని ఆయన ఆరోపించారు.

రాయచూర్ వెళ్లే ముందు శ్రీ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో గల గద్వాల్‌లో బహిరంగ సభలో ప్రసంగిస్తూ, 73 కోట్ల రూపాయల వ్యయంతో జెరాల ప్రాజెక్టును కృష్ణా దిపై ప్రారంభించ నున్నట్లు ప్రకటించారు.

శ్రీమతి గాంధి అధికారంలో లేనప్పటికి, ఆమె పట్ల చేరిన జనసమూహాలనిచూస్తే ప్రజ కు ఆమె పట్ల గల అభిమానం అర్థమవుతుందని, ఆయన అన్నారు.

మతకల్లోలాలు రేగిన ప్రాంతాలను దర్శించింది మొదట శ్రీమతి గాంధియేనని, హరిజనులకు అత్యాచారాలు జరిగిన ప్రాంతాలను కూడా దర్శించారని ఆయన తెలిపారు.

శ్రీమతిగాంధి ఒక్కరే సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు చేయగలరనీ, ఆమె నాయకత్వంలో మాత్రమే బలహీన వర్గాలకు, అల్పసంఖ్యాక వర్గాల వారికీ రక్షణ కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

జనతా, లోక్‌దళ్ పరిపాలనలో ధరలు లాభాన్నంటి పోయాయనీ, సర్కారు దొరకం దుర్లభమైందనీ, చమురు, బంగారం ధరలు కూడా నానాటికీ పెరిగిపోతున్నాయనీ ముఖ్యమంత్రి ఆరోపించారు.

బంగారాన్ని వేలం వేయగా బడా పెట్టుబడిదార్లు కొనుగోలు చేశారనీ, దీనికి శ్రీ పి. వి. నరసింహారావు బాధ్యులని ఆయన తమ ఆరోపణలో పేర్కొన్నారు.

శ్రీ రెడ్డి బహిరంగ సభలో ఉర్దూ, తెలుగు భాషలలో ప్రసంగించారు.

శ్రీ రెడ్డి బీదర్, గుల్బర్గాలలో పర్యటించనున్నారు. ఆయన వెంట మాజీ కర్నాటక కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. హనుమంతయ్య కూడా ఉన్నారు.

శ్రీమతిగాంధి రాయ్‌బరేలి, మెదక్ నాలా నుండి గెలుపొందడం ఖాయమనీ, ఆంధ్రప్రదేశ్‌లోనూ కర్నాటకలో కూడా శ్రీమతిగాంధిని గెలిపించడానికి కృషి చేయాలని కర్నాటక పబ్లిక్ పార్టీ ద్వారాల, నినాదాల మధ్య శ్రీ చెన్నారెడ్డి ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

వాగర్ కర్నూలురోక్‌సభ నియోజక వర్గం వోటర్లు ఇందిరా కాంగ్రెస్‌కే వోటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada.
Phones: 75667 & 75226.

మహేంద్ర ఫైనాన్సియల్ కార్పొరేషన్
బ్రాహ్మణవీధి, విజయవాడ-1
ది 30-12 79 తేదీన జరిగిన కలతరు గ్రూపుల డ్రా ఫలితములు
డ్రా స్థలము: గుడ్లవల్లేరు ఆర్య వైశ్య సంఘ భవనము
1 కల్పతరు 39 వ డ్రా:
రూ 1000 నెం 10436 రూ 500 చొన నెం 5884 04535 03008 రూ 15000 నెం 14666
2 కామధేను 32 వ డ్రా
రూ 1000 నెం 06285 రూ 500 నెం 04635
రూ 100 చొన 40 మందికి చివరినెంబర్లు [1] 223 [2] 092
3 భాగ్యలక్ష్మి 27 వ డ్రా
రూ 1000 నెం 12063 రూ 500 నెం 05473
రూ 10 చొన 400 మందికి చివరి నెంబర్లు [1] 32 [2] 69,
4 ధనలక్ష్మి 22 వ డ్రా
రూ 1000 నెం 03823 రూ 500 నెం 10162
5. వరలక్ష్మి 15 వ డ్రా
రూ 1000 నెం 15288 రూ 500 నెం 19195 రూ 3500 నెం 07079
రూ 100 చొన 40 మందికి చివరి నెంబర్లు [1] 476 [2] 922
రూ 10 చొన 400 మందికి చివరినెంబర్లు [1] 04 [2] 44
6 సక్షేమ 27 వ డ్రా
రూ 500 నెం 15474 రూ 250 నెం 10854
రూ 25 చొన 1200 మందికి చివరినెంబర్లు [1] 45 [2] 15 [3] 20 [4] 84
7 సంతోష్ 22 వ డ్రా:
రూ 500 నెం 25196 రూ 250 నెం 13503
రూ 25 చొన 1200 మందికి చివరి నెంబర్లు [1] 31 [2] 39 [3] 06 [4 20
రూ 5 చొన 300 మందికి చివరి నెంబరు 29
8 సంరక్ష 15 వ డ్రా
రూ 500 నెం 02387 రూ 250 నెం 15417
రూ 5 చొన 300 మందికి చివరి నెంబరు 82
9 పొదుపు 11 వ డ్రా
రూ 500 నెం 22545 రూ 250 నెం 10804
రూ 5 చొన 300 మందికి చివరి నెంబరు 37
10 సౌభాగ్య 4 వ డ్రా
రూ 500 నెం 26801 రూ 250 నెం 13306
రూ 5 చొన 300 మందికి చివరినెంబరు 94
జనవరి 27—1980 నం తేదీన జరుగబోవు ఎల్బతరు గ్రూపుల డ్రా లన్నియూ ప్రధాన కార్యాలయమునందు జరుగును గృహలక్ష్మి గ్రూపు సభ్యత్వము లు పూర్తి కానున్నవని మీ సభ్యత్వమును నమోదు చేసుకొనగలరు

స్త్రీలు పురుషులయొక్క సున్నితత్వచెక్కిళ్లను అభిలషించినారు
సిల్వర్ ప్రిన్స్
SILVER PRINCE STAINLESS
మరొక అడుగు ముందుకు వేసింది
కొత్త సాంకేతిక నైపుణ్యం—మేలైన నాణ్యత.
Bharat Advt-1179-Tel.

విజయబాపినీడు వారి ప్రోత్సాహంతో ఆర్ జైన్ వారు
స్త్రీలను మిలమిల! ప్రతి స్త్రీ తప్పక చూడవలసిన చిత్రం!
బొట్టు-కాటుక
నిర్మాత ఝుంఝునూరి రామేశ్వరరావు
మాగంటి రవీంద్రనాథ్ చౌదరి
లక్ష్మీ ఫిల్మ్స్

పదవికోసం ప్రాకులాట
ఒకరు గణపతి - ఒకరు దేవస్థానాధిపతి
ఆ అన్నదమ్ములిద్దరూ పాటలేపడ్డారు
ఆ పాటలేలో ఎవరు నెగ్గారు
ఎలా నెగ్గారు?
చూడండి!
జగన్నాథ ఆర్ట్స్
శ్రీవినాయక విజయము
కమలాకర కామేశ్వరరావు
లక్ష్మీపతి శిల్పశ్రీ
S.REE PUBS

1977 లో నేను జనతాకే ఓటు ఇచ్చాను.
ఈ మారు కూడా ఖచ్చితంగా జనతాకే ఓటు ఇస్తాను.
ఎందుకంటారా:



ఏ పార్టీకి నేను ఓటు ఇస్తానో, ఆ పార్టీనుండి నేను కొన్ని ఆశిస్తాను:
తినడానికి తిండి, కట్టుకోడానికి బట్ట. వుండడానికి ఇల్లు: అతి ముఖ్యమైన ఈ కొరిక అవసరాలు నాకు అందుబాటులో వుండేలా తక్కువ ధరలకు దొరకాలి
విద్యాభ్యాసము: కావాల్సిన భాషలో నా పిల్లలకు చదువు చెప్పించే సౌకర్యం.
స్వాతంత్ర్యం: మతావలంబనకు, భావాభివ్యక్తికి స్వాతంత్ర్యం.
ఉద్యోగం: నేను స్త్రీ నన్న భేద-భావం లేకుండా ఉద్యోగావకాశం.
న్యాయం: నన్ను అందరితో పాటు సమాన దృష్టితో చూడగల్గిన చట్టం.
సమర్థవంతమైన ప్రభుత్వం: శీఘ్ర నిర్ణయాలు తీసుకొని వాటిని వెంటనే అమలు పర్చగల్గాలి. రాజకీయ యంత్రాంగం పరిశుభ్రంగా వుండాలి. దాని ద్వారా పనులు చకచకా జరిగే అనుకూలం లభించి నా జీవితం ఒడుదుడుకులు లేకుండా సాగి పోవాలి.
పైన నేను పేర్కొన్నవన్నీ నా హక్కులు.
అవి నాకు లభించి తీరాలి.
అలా జరగాలనే నేను జనతా పార్టీకే ఓటు ఇస్తున్నా.
జనవరి 3, 6 తేదీలలో మీరు ఇచ్చే ఓటు మీ భావి జీవిత విధానాన్ని నిర్ణయిస్తుంది.
ఈ అవకాశాన్ని జారవిడుచుకోకండి. జనతాకే ఓటు ఇవ్వండి.
జనతా
గెలుపు జనతా పార్టీది. ప్రభుత్వం ప్రజలది.
J. V/JP/9 TEL

ఏయ్ రమా! రూప్‌సంగమ్ షాపింగ్‌కు వెళ్ళావా? అబ్బ! ఎన్ని చీరెలో కళ్ళు జిగేల్‌మన్నాయనుకో! మార్కెట్ రేట్లతో పోలిస్తే ఎంతో చవక!
ఇదిగో యిప్పుడు 'రూప్‌సంగమ్'కే భయలుదేరాను! ఆడాకి ఆడా! లాభానికి లాభం!
"రూప్ సంగమ్"లో షాపింగ్ చేసే వేలాది ప్రజలలో ప్రతి ఒక్కరూ సంతృప్తితో! సంతోషంతో చెప్పే మాట యిది!
ఇంటిల్లిపాదికీ అవసరమైన అన్నిరకాల మేలైన చీరెలు, షర్టింగ్‌లు, సూటింగ్‌లు యింకా డ్రెస్ మెటీరియల్స్ అతి తక్కువ ధరలలో అందించి, అందరి అభిమానానికి పాత్రమైంది రోజురోజుకూ పెరుగుతున్న జనసందోహమే అందుకు నిదర్శనం! నేడే దయచేయండి!
SUVARNA
రూప్‌సంగమ్
40% వరకూ ప్రత్యేక తగ్గింపు!
ఫిలిం ఛాంబర్ హాలు, గాంధీ నగర్, విజయవాడ 3
ఉదయం వేళలలో దయచేయండి. నాయకాలం రద్దీ చక్కువ! రాత్రి 8 గం. తర్వాత అమ్మకం వుండదు